విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 3 | సంచిక : 333 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 25 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్టు

- పోలీసుల కళ్లు గప్పి రాజమహేంద్రవరం కోర్టులోకి ప్రవేశం
- విచారణ ముగిశాక అక్కడే ఓ భవనం వద్ద నక్కిన వైనం
- సాక్షులను బెదిరించిన కేసులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- సర్పవరం పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

దళిత యువకుడు, డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను డబ్బులిచ్చి లొంగదీసుకునేందుకు ప్రయత్నించడం, చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడిన కేసులో.. వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌ను (అనంతబాబు)

- మిగతా 2లో

# కిల్లర్ పార్టీతో... రాజకీయాలు చేస్తున్నాం

- టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణ శిబిరానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు
- రాజకీయ పోరాటాలు చేశాను కానీ నేరగాళ్లతో పోరాడటం కొత్తగా ఉందని వ్యాఖ్యలు
- వైసీపీ ఒక కిల్లర్ పార్టీ అని, వారి ఆలోచనా విధానాన్ని అధ్యయనం చేయాలని సూచన
- దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతాలను ప్రస్తావిస్తూ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన సీఎం
- కార్యకర్తలే టీడీపీకి అధినేతలని, ప్రతి ఒక్కరూ నాయకుడిగా ఎదగాలని పిలుపు
- వైసీపీ విధ్వంసాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని దిశానిర్దేశం



"నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను కానీ, నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి రావడం నాకు కూడా కొత్తగానే ఉంది" అంటూ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక 'కిల్లర్ పార్టీ'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ కౌంటర్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో లేకపోయినా వారి అరాచకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కడపలో జరిగిన దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం వంటి ఘటనలను ఉదాహరణలుగా చూపించారు. "కడపలో ప్రభుత్వ భూముల పంపకాల్లో తేడాలు

- మిగతా 2లో



## చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తూ వైకాపా విషప్రచారం

**విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్**

ఇటీవల తిరుపతి జిల్లాలో జరిగిన టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా ఓ లబ్ధిదారుకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని వక్రీకరిస్తూ వైకాపా వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ దుయ్యబట్టారు. దీనిపై ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ ద్వారా వివరణ ఇచ్చినా వైకాపా బుద్ధి మారలేదని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

- మిగతా 2లో

## విజయసాయిరెడ్డి నివాసంలో ముగిసిన ఈడీ సోదాలు



- ఏపీ లిక్కర్ స్కాం కేసులో దర్యాప్తు ముమ్మరం
- మనీలాండరింగ్ అనుమానాలపై ఈడీ సోదాలు
- విజయసాయి నివాసంలో దాదాపు 13 గంటల పాటు సోదాలు
- సోదాల సమయంలో నివాసంలోనే ఉన్న విజయసాయి!

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో భాగంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి నివాసంలో

- మిగతా 2లో



## రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు

- కుంకుమ పువ్వు సాగు విస్తరించాలి - మిగతా 2లో
- అనంతపురంలో యాపిల్ విస్తీర్ణం పెంచేలా అధ్యయనం
- రైతు బజార్ల ద్వారా ఉత్పత్తులను డోర్ డెలివరీ చేయాలి
- వ్యవసాయ అనుబంధశాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు

## సమయం మించిపోతోంది లొంగిపోండి!



- అణ్వాయుధాల అవసరం లేదు.. సంప్రదాయ యుద్ధంతోనే నాశనం చేస్తాం
- ట్రూత్ సోషల్‌లో అమెరికా అధ్యక్షుడి సంచలన పోస్ట్

2




2

## హుగ్లీ నదిలో ప్రధాని విహారం

## హిమాలయాల్లో హరహర మహదేవ

- తెరుచుకున్న కేదార్‌నాథ్ ద్వారాలు!
- ఆరు నెలల విరామం తర్వాత జనసందోహం
- తొలిరోజే పోటెత్తిన యాత్రికులు
- చార్‌ధామ్ యాత్రలో ఆధ్యాత్మిక వైభవం..
- క్యూలైన్లలో తోపులాట, ఘర్షణ

2



## బెంగాల్‌లో ఓటింగ్ శాతాన్ని చూసి చాలా సంతోషించా

- 'ఎస్ఐఆర్' కేసు విచారణ సందర్భంగా పోలింగ్ శాతంపై సుప్రీంకోర్టు స్పందన
- పోలింగ్ ప్రశాంతంగా ముగియడంపై ప్రశంసలు
- ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓటు వేయడం ఆనందంగా ఉందన్న సుప్రీంకోర్టు




పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశలో పోలింగ్ శాతం అత్యధికంగా నమోదు కావడంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హర్షం వ్యక్తం చేశారు. భారత పౌరుడిగా బెంగాల్‌లో జరిగిన ఓటింగ్ శాతాన్ని చూసి చాలా సంతోషించానని వ్యాఖ్యానించారు. బెంగాల్ మొదటి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అలాగే అత్యధిక

- మిగతా 2లో

# ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ.. బీజేపీలోకి రాఘవ్ చద్దా

- బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించిన ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా
- మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ ఎంపీలతో కలిసి బీజేపీలో విలీనం!
- అరవింద్ కేజ్రీవాల్‌కు, ఆప్‌కు భారీ రాజకీయ ఎదురుదెబ్బ
- పార్టీ తన ఆశయాలకు దూరమైందంటూ చద్దా విమర్శలు
- రాజ్యసభ ఉపనేత పదవి నుంచి తొలగింపే కారణమని ప్రచారం



ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు, కీలక నేత, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా బీజేపీలో చేరనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. తనతో పాటు మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ సభ్యులు కూడా బీజేపీలో విలీనం కానున్నారని చెప్పడం సంచలనం సృష్టించింది. ఢిల్లీలో సీనియర్ ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాఘవ్ చద్దా ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "15 ఏళ్లుగా ఆప్‌కు అంకితభావంతో పనిచేశాను. కానీ ఒకప్పుడు అవినీతి నిర్మూలన నినాదంతో అధికారంలోకి వచ్చిన పార్టీ ఇప్పుడు నిజాయతీ రాజకీయాలకు దూరమైంది. నేను సరైన వ్యక్తినే, కానీ తప్పుడు పార్టీలో ఉన్నాను. అందుకే పార్టీకి దూరమై ప్రజలకు దగ్గరవుతున్నాను" అని వ్యాఖ్యానించారు.

- మిగతా 2లో

# రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు

రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 'అరకులో కుంకుమ పువ్వు సాగును మరింత విస్తరించాలి. అనంతపురం జిల్లాలో మరింత అధిక విస్తీర్ణంలో యాపిల్ పండించేందుకు వీలుగా వాతావరణ అధ్యయనం చేయాలి. అవకాడో, అంజీర్, పనస, జామ, మిరియాల సాగు పెంచాలి' అని నిర్దేశించారు. శుక్రవారం వ్యవసాయ అనుబంధశాఖలపై క్యాంపు కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. 'రైతుకు అధిక భద్రత, అధిక ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలి. డిమాండు ఉన్న పంటల్ని సాగు చేసేలా అవగాహన కల్పించాలి. 365 రోజులూ పంటలు పండించేలా.. భూమిని భాగాలుగా విభజించి ఒకే రైతు వివిధ పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలి' అని సూచించారు. ఈ సందర్భంగా సీఎం చేసిన సూచనలు ఇలా ఉన్నాయి.

రైతు బజార్ల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల్ని డోర్ డెలివరీ చేయాలి. దీనికి ఏదైనా ఏజెన్సీ సేవలు వినియోగించుకోవాలి.

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసేందుకు క్లస్టర్ల వారీగా కార్యాచరణ ప్రారంభించాలి.

ప్రపంచంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసే కోకోసిటీని ఔత్సాహిక రైతులకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా రూపొందించాలి. 250 ఎకరాల్లో దీన్ని ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలి

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు డెయిరీ, పాడి పరిశ్రమ ద్వారా అదనపు ఆదాయం పొందేలా చూడాలి. వారికి ప్రభుత్వం నుంచి సాయం అందించేలా ప్రణాళికలు రూపొందించాలి

**ఫార్మర్ యాప్‌లో రైతులు, పంట సమాచారం**

'ఫార్మర్ యాప్‌లో రైతులు, భూవిస్తీర్ణం, భూసార పరీక్షలు, యూరియా, పురుగుమందులు, విత్తనాల వినియోగం, సమీప జలవనరుల వివరాలు, ప్రభుత్వం నుంచి అందే పథకాలు తదితర సమాచారం పొందుపరిచాం. రైతులు వేసే పంటకు అనుగుణంగా అక్కడి వాతావరణ సమాచారం, యూరియా, విత్తనాలు, ఇతర అవసరాల్ని తెలియజేస్తున్నాం. ఫార్మర్ యాప్‌లో ఇప్పటి వరకు 8 లక్షలమంది రైతులు నమోదు చేసుకున్నారు. రిజిస్ట్రేషన్‌తోపాటు ఎంతమంది వినియోగించుకుని లబ్ధి పొందుతున్నారనే విషయంపై దృష్టి పెట్టాలి. "రైతన్నా మీ కోసం" కార్యక్రమం మొదటి విడతలో 48.73 లక్షల కుటుంబాలు, ఫేజ్-2లో 46.21 లక్షల కుటుంబాలకు పంచసూత్రాలపై అవగాహన కల్పించాం' అని సీఎం అన్నారు.

**పప్పుధాన్యాలు, ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం**

ఖరీఫ్‌లో వర్షాధారిత ప్రాంతాలపై ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉంటుంది. సగటు వర్షపాతం తక్కువగా ఉండొచ్చు. అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో వానలు తగ్గే అవకాశం ఉంది. పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, నీటి ఆధారిత ఉద్యాన పంటలపై ప్రభావం చూపిస్తుంది. ఉపశమన చర్యల్లో భాగంగా వర్షాలకు ముందే విత్తనాలు వేసే పీఎండీఎస్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. రైతులకు అధిక దిగుబడితో పాటు ఖర్చు తగ్గుతుంది. ఎరువులు, నీటివనరుల వినియోగం తగ్గించుకోవచ్చు. ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు అదనపు ఆదాయం వస్తుంది. 2026-27లో 13,300 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి. 25 లక్షల మంది రైతులు 11 లక్షల హెక్టార్లలో సాగు చేసేలా చూడాలి. రైతు సేవా కేంద్రాల పనితీరు, వ్యవసాయ రంగ సమాచారాన్ని పర్యవేక్షించేలా ఆర్ఎస్‌కే ఇంటెలిజెన్స్ హబ్ డ్యాష్‌బోర్డు రూపొందించాం. రైతులకు అందించే సేవలను మెరుగు పరచడమే కాకుండా విత్తనాలు, ఎరువుల సరఫరా, పంటల వివరాలు, ఈ-క్రాప్, పంటల బీమా వివరాలను డిజిటల్ ట్రాక్ చేసేందుకు ఉపయోగపడుతుంది. రైతులు తమ ఆర్డర్లు, స్టాక్ వివరాల్ని లైవ్ డ్యాష్‌బోర్డులో చూసుకునే వెసులుబాటు ఉంటుంది. డ్యాష్‌బోర్డులో కచ్చితమైన సమాచారం రియల్‌టైమ్‌లో అప్‌డేట్ అయ్యేలా చూడాలి' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కిల్లర్ పార్టీతో... రాజకీయాలు చేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

రావడంతో సొంత పార్టీ కార్యకర్త దస్తగిరినే హత్య చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని, ఆ నేరాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వాటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని చంద్రబాబు హెచ్చరించారు. అదేవిధంగా, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య ఉదంతాన్ని గుర్తుచేస్తూ, ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను సైతం బెదిరించారని ఆరోపించారు. "రోడ్ల మీదకు వస్తారు, రెచ్చగొడతారు, ప్రజలను ఇబ్బందులు పెడతారు. చర్యలు తీసుకుంటే దాన్ని రాజకీయం అంటారు. అన్యాయం జరిగిందని పరామర్శకు వెళ్లి, సొంత కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపుతారు. కానీ తన కారు కింద పడిన కార్యకర్తను మాత్రం పరామర్శించరు. ఇలాంటి పార్టీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తుచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, వాటి అమలులో పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. "నన్ను అరెస్టు చేసినా, పార్టీని ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నాను. టీడీపీలో కార్యకర్తలే అధినేతలు. ప్రతి కార్యకర్తను

నాయకుడిగా తీర్చిదిద్దుతాం. రైట్ రాయల్‌గా బతకాలి. పార్టీ ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని మీరు ఎదగాలి" అని ఆయన పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మంచి చేస్తే వారే మనల్ని గుర్తుంచుకుంటారని చంద్రబాబు హితవు పలికారు.

# విజయసాయిరెడ్డి నివాసంలో ముగిసిన ఈడీ సోదాలు

-మొదటిపేజీ తరువాయి

ఎన్‌ఫోర్స్‌మెం ట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్వహించిన సోదాలు ముగిశాయి. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ఆయన ఇంట్లో శుక్రవారం ఉదయం ప్రారంభమైన తనిఖీలు సుమారు 13 గంటల పాటు కొనసాగి సాయంత్రం వేళకు ముగిశాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఈడీ అనుమానిస్తోంది. డిజిటల్ చెల్లింపులను నిరుత్సాహపరిచి, కేవలం నగదు లావాదేవీల ద్వారా వచ్చిన సొమ్మును షెల్ కంపెనీలకు మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఈడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. సోదాల సమయంలో ఇంట్లోనే ఉన్న విజయసాయి రెడ్డిని అధికారులు మద్యం పాలసీ రూపకల్పన, ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఆయన ఇంట్లోని పలు కీలక పత్రాలతో పాటు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ హార్డ్ డిస్కులు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటిలోని డేటాను విశ్లేషించడం ద్వారా ఈ కేసులో కీలక ఆధారాలు లభిస్తాయని ఈడీ భావిస్తోంది. ఈ కేసులోని ఇతర నిందితుల ఇళ్లలో కూడా ఈడీ సోదాలు చేపట్టింది. ఈ సోదాలు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ ఆరోపిస్తుండగా, ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న వారిని వదిలిపెట్టవద్దని అధికార కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో లభించే ఆధారాలను బట్టి మరికొందరు కీలక నేతలకు కూడా నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్టు

-మొదటిపేజీ తరువాయి

పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 21న పోలీసులకు చిక్కకుండా కాకినాడలోని తన నివాసం నుంచి పరారైన అనంతబాబును శుక్రవారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం కోర్టు సమీపంలో నాటకీయ పరిణామాల మధ్య అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కాకినాడలోని సర్పవరం పోలీసుస్టేషన్‌కు తరలించారు.

**పోలీసుల కళ్లుగప్పి...**

సాక్షులను బెదిరించడం ద్వారా అనంతబాబు బెయిల్ షరతులు ఉల్లంఘించినందున.. హత్య కేసులో ఆయనకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఇటీవల ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు రాజమహేంద్రవరం కోర్టులో పిటిషన్ వేశారు. విచారణ శుక్రవారమే ఉండడంతో పరారీలో ఉన్న ఎమ్మెల్సీ ఇక్కడకు వస్తారని అంతా భావించారు. ఉదయం 10.30 గంటల సమయంలో ఎవరికీ కనిపించకుండా ఓ కారులో కోర్టుకు అనంతబాబు చేరుకున్నారు. న్యాయస్థానం ప్రధాన గేటుకు కుడివైపు ఎవరూ వినియోగించని చిన్న గేటు నుంచి పోలీసుల కళ్లు గప్పి కోర్టు ప్రాంగణంలోకి వచ్చారు. అక్కడ నుంచి కోర్టు హాలుకు పరుగు పరుగున చేరుకున్నారు. కోర్టులో ఇరు పక్షాల వాదనలు దాదాపు 11 గంటల సమయంలో పూర్తయ్యాయి. పోలీసులు అరెస్టు చేస్తారన్న కారణంతో బయటకు రాకుండా ఆ సమీపంలో ఉన్న అయిదో అదనపు జిల్లా న్యాయస్థాన భవనం వద్ద దాదాపు మూడు గంటలపాటు అనంతబాబు ఉండిపోయారు. అన్ని గేట్ల వద్ద పోలీసులు ఉండటంతో...తన ఎత్తులు పారవని గ్రహించి న్యాయవాదులతో కలిసి మధ్యాహ్నం 2 గంటలకు అనంతబాబు బయటకు వచ్చారు. వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**ముందే అరెస్టు చేయడంలో విఫలమైన పోలీసులు..**

రాజమహేంద్రవరం న్యాయస్థానానికి అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ శుక్రవారం హాజరవుతారనే సమాచారం పోలీసులకు ఉన్నా... ఆయన రాగానే అరెస్టు చేయడంలో విఫలమయ్యారు. తొలుత లక్ష్మీదుర్గ రాగా కొంత ఆలస్యంగా అనంతబాబు చేరుకున్నారు. ఎమ్మెల్సీ కారు దిగి గేటులోకి వెళ్లే సమయంలో అరెస్టు చేసే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు కనిపించలేదు. అనంతబాబు కోర్టుకు వచ్చే ముందే అక్కడున్న గేట్లెన్ని? పోలీసులు ఎక్కడెక్కడున్నారు? ఎవరికీ చిక్కకుండా ఏ మార్గంలో వెళ్లవచ్చనే స్పష్టమైన సమాచారంతో హాజరైనట్లు తెలుస్తోంది. పోలీసులు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరించారా? ముందుగానే గేట్ల వద్ద నిఘా ఎందుకు లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి.

**బెయిల్ రద్దు కేసు 29కు వాయిదా...**

అనంతబాబు బెయిల్ రద్దు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం విచారణ సందర్భంగా... నిందితుని తరఫు న్యాయవాదులు కొందరు విశాఖపట్నం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉన్నారని, విచారణ వాయిదా వేయాలని అనంతబాబు తరఫు న్యాయవాది ఒకరు కోరారు. దీంతో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి గంధం సునీత ఈనెల 29కి వాయిదా వేశారు. కేసులో ఏ2గా ఉన్న నిందితురాలు లక్ష్మీదుర్గను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి ఇబ్బందులు పెడుతున్నారని నిందితుల తరఫు న్యాయవాదులు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి బదులుగా.. సాక్షులను బెదిరించిన కేసులో ఏ1గా ఉన్న అనంతబాబు పరారీలో ఉన్నందున చట్ట ప్రకారం ఆ ఇంటిపై నిఘా ఉంచామని, హౌస్ అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేయలేదని ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా చట్టానికి లోబడి వ్యవహరించాలని ఇరువర్గాలకూ న్యాయమూర్తి సూచించినట్లు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు. ఈనెల 29న బెయిల్ రద్దు, కేసు విచారణ షెడ్యూల్‌పై స్పష్టత వస్తుందన్నారు.

# బెంగాల్‌లో ఓటింగ్ శాతాన్ని చూసి చాలా సంతోషించా

-మొదటిపేజీ తరువాయి

పోలింగ్ శాతం నమోదైంది. శుక్రవారం 'ఎస్ఐఆర్' కేసు విచారణ సందర్భంగా పోలింగ్ శాతంపై సుప్రీంకోర్టు స్పందించింది. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంపై ప్రశంసలు కురిపించింది. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించడం, ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి ఓటు వేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొంది. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమవుతుందని వ్యాఖ్యానించింది. ప్రజలు తమ ఓటుకు ఉన్న శక్తిని తెలుసుకుంటే ఎటువంటి హింసాత్మక ఘటనలకు పాల్పడబోరని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.

కాగా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో ఓటింగ్ శాతం ఈ స్థాయిలో నమోదు కావడం ఇదే మొదటిసారి అని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్

కుమార్ అన్నారు. బెంగాల్‌లో మొదటి దశలో 152 స్థానాలకు పోలింగ్ జరగగా, ఓటింగ్ శాతం 92 శాతం దాటింది. దక్షిణ్ దినాజ్‌పూర్, కూచ్ బెహార్, బీర్‌బుమ్ జిల్లాల్లో ఓటింగ్ శాతం 95 శాతానికి పైగా నమోదైంది.

# సమయం మించిపోతోంది.. వెంటనే లొంగిపోండి!

వాషింగ్టన్: ఇరాన్తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలోఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ సైన్యం ఇప్పటికే కుప్పకూలిపోయిందని, వారితో ఒప్పందానికి సమయం మించిపోతోందని స్పష్టం చేశారు. వైట్హౌస్లో జరిగిన విలేకరుల సమావేశంలో మరియు తన 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఇరాన్పై అణ్వాయుధాలు ప్రయోగిస్తారన్న వార్తలను ట్రంప్ కొట్టిపారేశారు. "నేను అణ్వాయుధాలను ఎందుకు ఉపయోగిస్తాను? అది లేకుండానే సంప్రదాయ యుద్ధ పద్ధతుల్లో వారిని ఇప్పటికే నాశనం చేశాం. అసలు ప్రపంచంలో ఎవరూ అణ్వాయుధాలను వాడటానికి అనుమతించకూడదు" అని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్తో తూతూమంత్రంగా కాకుండా, దీర్ఘకాలికంగా ఉండే బలమైన ఒప్పందంపైనే తన దృష్టి ఉందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ పాలకులకు తక్కువ సమయం ఉందని హెచ్చరిస్తూ ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. "నాకు చాలా సమయం ఉంది, కానీ ఇరాన్కు లేదు. వారి నాయకత్వం బలహీనపడింది, సైన్యం చిన్నాభిన్నమైంది. మేము విధించిన ఆర్థిక, సైనిక దిగ్బంధనం అద్భుతంగా పనిచేస్తోంది. ఇకపై పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది" అని అందులో రాసుకొచ్చారు. హర్మూజ్ జలసంధిలో మైన్లు పెట్టి ఇరాన్ పెద్ద తప్పు చేసిందని ఆయన మండిపడ్డారు. ఇటీవల ఇరాన్ పతాకంతో ఉన్న ఒక వాణిజ్య నౌకను అమెరికా సీజ్ చేసిన ఉదంతంపై ట్రంప్ స్పందించారు. ఆ నౌకలో చైనా నుంచి ఇరాన్కు వెళ్తున్న ఒక 'బహుమతి' ఉందని, అయితే అది అత్యంత రహస్యమైన విషయం కావడంతో వివరాలు వెల్లడించలేనని ఆయన సస్పెన్స్ రేపారు. మరోవైపు ఇజ్రాయెల్ – లెబనాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణను మరో మూడు వారాల పాటు పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరు దేశాల నాయకులు త్వరలోనే వైట్ హౌస్ లో సమావేశమై శాంతి చర్చలు జరిపే అవకాశం ఉందని వెల్లడించారు. మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనాలంటే ఇరాన్ తన పద్ధతి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు.

# హుగ్లీ నదిలో ప్రధాని విహారం

కోల్కతా, ఏప్రిల్ 24: ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్ మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్లో పంచుకున్నారు. హుగ్లీ నది. బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఈ రోజు ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హావ్ వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.

# హిమాలయాల్లో 'హరహర మహాదేవ' నామస్మరణ

డెహ్రాడూన్, ఏప్రిల్ 24 : గఢ్వాల్ హిమాలయాల పర్వత శ్రేణిలో కొలువైన పుణ్యక్షేత్రం కేదార్నాథ్ ఆలయం ఆరు నెలల సుదీర్ఘ శీతాకాల విరామం తర్వాత భక్తుల కోసం బుధవారం (ఏప్రిల్ 22) పునఃప్రారంభమైంది. అశేష భక్తజన సందోహం మధ్య బాబా కేదార్నాథ్ దేవాలయ ద్వారాలు తెరుచుకోవడంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. యాత్ర ప్రారంభమైన తొలిరోజే వేలాదిగా భక్తులు తరలి రావడంతో కొండ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయ దర్శనం కోసం భక్తులు భారీగా తరలి రావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో భక్తుల్లో అసహనం వ్యక్తమైంది. ఒకానొక దశలో కొందరు భక్తులు నిబంధనలు అతిక్రమించి ఒక క్యూలైన్ నుంచి మరో క్యూలైన్లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో భక్తుల మధ్య వాగ్వివాదాలు, తోపులాటలు చోటు చేసుకున్నాయి. పరిస్థితిని అదుపు చేయడం భద్రతా సిబ్బందికి సవాలుగా మారింది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఏప్రిల్ 19వ తేదీన అక్షయ తృతీయ సందర్భంగా గంగోత్రి, యమునోత్రి ఆలయాలను తెరవడంతో ఈ ఏడాది చార్ ధామ్ యాత్ర అధికారికంగా ప్రారంభమైంది. ఏప్రిల్ 22న కేదార్నాథ్, ఏప్రిల్ 23న బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. శీతాకాలంలో హిమపాతం అధికంగా ఉండటం వల్ల ఆరు నెలల పాటు మూసివేసిన ఈ క్షేత్రాలు, తిరిగి నవంబర్ 11వ తేదీ వరకు భక్తులకు దర్శనమివ్వనున్నాయి. హిమాలయాల్లో వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో, యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వం మరియు దేవస్థాన కమిటీ విస్తృత ఏర్పాట్లు చేశాయి. వైద్య సదుపాయాలు, తాగునీరు మరియు వసతి సౌకర్యాలను పర్యవేక్షిస్తున్నారు. భక్తులు వాతావరణ పరిస్థితులను గమనించి యాత్రకు సిద్ధం కావాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ.. బీజేపీలోకి రాఘవ్ చద్దా

-మొదటిపేజీ తరువాయి

ఆప్‌కు రాజ్యసభలో మొత్తం 10 మంది సభ్యులు ఉండగా, వారిలో మూడింట రెండొంతుల మంది తనతో పాటు బీజేపీ వైపు వస్తున్నారని చద్దా పేర్కొన్నారు. వీరిలో ప్రముఖ క్రీడాకారుడు హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్ వంటి వారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా పార్టీలో రాఘవ్ చద్దా అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఆయన్ను రాజ్యసభలో ఆప్ ఉప నాయకుడి పదవి నుంచి తొలగించి, ఆ స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించారు. ఈ పరిణామం పార్టీ అంతర్గత విభేదాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలోనే చద్దా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే పలు సవాళ్లను ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ నాయకత్వానికి ఈ పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది.

# చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తూ వైకాపా విషప్రచారం

-మొదటిపేజీ తరువాయి

"అంబిక అనే లబ్ధిదారు కష్టసుఖాలు తెలుసుకున్న చంద్రబాబు.. ఆమె భర్త ఆటో డ్రైవర్ కావడంతో ఆటో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారు. సీఎం ఆ లబ్ధిదారు ఇంట్లోంచి బయటకొచ్చాక మరో మహిళ తన కుమారుడికి ఉద్యోగం ఇప్పించాల్సిందిగా కోరారు. అంబికతో సీఎం మాట్లాడిన వ్యాఖ్యల్ని రెండో మహిళతో అన్నట్టు వైకాపా నాయకులు ఎడిటింగ్ చేసి.. 'చదువుకున్న వ్యక్తికి ఆటో కొనిపెడతారట' అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలా చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం" అని లోకేశ్ పేర్కొన్నారు.

# మాకు కాదని 40 పట్టాలు వీఆర్అగ్రహారానికి ఎలా ఇచ్చారు.

- 20 ఏళ్ల నిరీక్షణలో దిబ్బపాలెం ఎస్ఈ జడ్ నిర్వాసితుల ఆగ్రహం.
- సీఎం పర్యటన ముందు రాత్రికి రాత్రే పట్టాల పంపిణీ పై కలెక్టరేట్‌కు ఫిర్యాదు.



**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఏప్రిల్ 24:** 20 ఏళ్ళుగా నరకం అనుభవిస్తుంటే మాకు మొండి చేయి చూపి, సీఎం సభ ఉందని వీఆర్అగ్రహారం కి రాత్రికి రాత్రే 40 పట్టాలు ఇవ్వడం ఎంతవరకు న్యాయం? అంటూ దిబ్బపాలెం ఎస్సీ జెడ్ కాలనీ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని పై అచ్యుతాపురం మండలం లోని 22 గ్రామాల తరపున ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు రాగా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. 2004 లో నోటిఫికేషన్ రాగా 2006 లో 22 గ్రామాల ప్రజలను సెజ్ పేరుతో దిబ్బపాలెం దగ్గర 450 ఎకరాలను లేఔట్ లోకి తరలించారు. అప్పటికి రోడ్డు లేదు, మంచినీళ్లు లేవు, కాలువలు లేవు, విద్యుత్ లేదు, అయినా ప్రభుత్వానికి సహకరించి మా భూములు ఖాళీ చేసి వెళ్లాం అని బాధితులు గుర్తు చేశారు.

2006 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసిన కన్నబాబు రాజు అధికారులను రానివ్వకుండా అడ్డుకుని 10 ఏళ్లు తమ గోడు పట్టించు కోలేదని ఆరోపించారు.

టీడీపీ హయాంలో ఊరట: 2014 లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక అప్పటి విశాఖ జిల్లా కలెక్టర్ యువరాజు, ఎమ్మెల్యే రమేష్ బాబు, జెడ్పీ చైర్మన్ భవాని భాస్కర్ రావు మీటింగ్ పెట్టి 68 జీవో తెచ్చి నిర్వాసితులకు చాలా వరకు న్యాయం చేశారన్నారు. 2017-18 లో మరో 300 మందికి జేసీ అప్రూవల్ అయ్యి పట్టాలు, పేమెంట్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. 2019 లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్కరికీ కూడా పట్టా గాని పేమెంట్ గాని ఇవ్వలేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం పై ఆశ.. కానీ: కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే, సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వర రావు, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఖాళీ స్థలాల పై ఎంక్వయిరీ జరుగుతుండగానే, నిన్న కాక మొన్న వచ్చిన సోలార్ కంపెనీ కోసం వీఆర్అగ్రహారం కి 40 మందికి, మాకు సమాచారం లేకుండా రాత్రికి రాత్రే పట్టాలు ఇచ్చారని మండి పడ్డారు.

సీఎం మీటింగ్ ఆపాలనుకున్నాం, ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్తామనడంతో ఆగాం, ఇక లాభం లేదు, రేపటి నుంచి మా ఊరు రోడ్డు మీద కూటమి నాయకులందరం కూర్చుంటాం అని వెల్లడించారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడతాం అని నిర్వాసితులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం జనసేన మండల పార్టీ అధ్యక్షులు రాందాస్, లాలం రాజు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగ రావు, తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి యాంద్ర అప్పల నాయుడు, ఆర్. కనకారావు, లాలం తాతరావు, తుమ్మలరాజు, జాగరం శేఖర్, రుత్తల కనకరావు, చిప్పల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల లో తాగునీటి కష్టాలు






- పట్టించుకోని కూటమి సర్కారు
- ఆర్ డబ్ల్యు ఎస్ కార్యాలయం వద్ద మహిళల ఆందోళన

**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 24:** నక్కపల్లి మండలంలో జగనన్న కాలనీలలో తాగునీటి సరఫరాకు కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మండిపడ్డారు. చందనాడ గ్రామపంచాయతీ జగనన్న కాలనీ వాసులు తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ అనేకమంది మహిళలతో కలిసి మండల కేంద్రం నక్కపల్లి ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఖాళీ బిందెలతో కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీసం రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కావడం, ఎండలు మండిపోతున్నప్పటికి కనీసం ప్రజల తాగునీటి అవసరాలను కూడా పరిష్కరించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలకు తాగునీరు అందించేందుకు వేసవికి ముందే ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉన్న పట్టించుకోలేదన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో ప్రజలకు తాగునీరు అందక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఉద్దండపురం వద్ద ఏర్పాటు చేస్తున్న పైలెట్ ప్రాజెక్టు పనులు గత రెండేళ్ల నుండి నత్త నడకన సాగుతున్నాయన్నారు. తక్షణమే మండల ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎం పి డి వో కు వినతి పత్రం అందజేశారు.రెండు రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కరిస్తామని స్థానిక ఎంపీడీవో చలపతిరావు, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు హామీ ఇచ్చారని లేనిపక్షంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో చలివేంద్రం






ప్రారంభించిన సి ఐ మురళి

**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 24:** మండల కేంద్రం నక్కపల్లి భక్త ఆంజనేయ స్వామి ఆలయం వద్ద స్థానిక సత్యసాయి భజన మండలి వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని నక్కపల్లి సి ఐ మురళి శుక్రవారం ప్రారంభించారు. సత్యసాయి ఆరాధన దినోత్సవం సందర్భంగా స్థానిక సత్య సాయి భజన మండలి వారు పాదచారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ సత్య సాయి భజన మండలి వారి సేవలు అమోఘం అని కొనియాడారు. సందర్భానుసారం సత్యసాయి సేవా మండలి సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆనందదాయకమన్నారు. వేసవిలో ఇటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి సభ్యులు కక్కిరాల సురేష్, విశ్వేశ్వరరావు మాస్టారు, ఎన్ ఎన్ శర్మ, నున్న కాశీ విశ్వనాథ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్న దర్శనానికి అంతరాయం.

**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 24:** ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల దర్శనానికి అంతరాయం ఏర్పడిందని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ చార్యులు తెలిపారు.శ్రీ స్వామి వారి మాఢవీధిలో శుక్రవారం ఏర్పడిన మృతాశౌచం కారణంగా ఉదయం ఆలయ శుద్ధి, నిత్య ఆరాధనలు అనంతరం ఉదయం సుమారు గం09-30నిల నుండి భక్తులు అందరికీ దర్శన సౌకర్యం కల్పించబడునని పేర్కొన్నారు.స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఒక కుటుంబానికి చెందిన మహిళ అనారోగ్యంతో మృతి చెందిన కారణంగా స్వామివారి దర్శనానికి ఆలస్యం అవుతుందని భక్తులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు.



# 7 లక్షల కోట్ల సంపద ఆవిరి

**సూచీల వరుస పతనాలతో మదుపర్లు ఉక్కిరిబిక్కిరి**

**ముంబై, పెన్ సత్తా, ఏప్రిల్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ పరుగులు పెడుతుండటం, ఐటీ రంగ షేర్లలో భారీగా అమ్మకాలు చోటు చేసుకోవడంతో వారాంతపు ట్రేడింగ్‌లోనూ సూచీలు ఒక్క శాతానికి పైగా పతనం చెందాయి. విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటం, గ్లోబల్ మార్కెట్లు ప్రతికూలంగా ట్రేడవుతుండటం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి.

ఇంట్రాడేలో 1,200 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 999.79 పాయింట్లు లేదా 1.29 శాతం నష్టపోయి 76,664.21 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 275.10 పాయింట్లు లేదా 1.14 శాతం కోల్పోయి 23,897.95 వద్ద స్థిరపడింది. స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో మదుపర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. లక్షల కోట్ల సంపద హారతి కర్పూరంలా కరిగిపోతున్నది.

వరుసగా మూడు రోజుల్లో వీరి సంపద రూ.7.17 లక్షల కోట్లు ఆవిరైపోయింది. వరుసగా మూడు రోజుల్లో సెన్సెక్స్ 2,609.12 పాయింట్లు(3.29 శాతం) నష్టపోవడంతో బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.7,17,476.54 కోట్లు కరిగిపోయి రూ.4,61,49,758.18 కోట్లు(4.89 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. పెట్టుబడిదారుల్లో నమ్మకం సన్నగిల్లడంతో అమ్మకాలకు మొగ్గుచూపుతున్నారని, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు రోజురోజుకు ముదురుతుండటం సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించారు.

# పెరుగనున్న వొడాఫోన్ ఐడియా టారిఫ్‌లు




**న్యూఢిల్లీ, పెన్ సత్తా, ఏప్రిల్ 24:** దేశీయ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా (వీఐ) వినియోగదారులకు ఆయా ప్లాన్లు ప్రియం కానున్నాయి. ప్రస్తుతమున్న మొబైల్ టారిఫ్‌లలో స్వల్ప మార్పుల్ని కంపెనీ చేయబోతున్నది. అయినప్పటికీ అన్ని ప్లాన్ల ధరల్ని పెంచే యోచనైతే ఇంకా ఏదీ లేదని వొడాఐడియా సీఈవో అభిజిత్ కిశోర్ తెలిపారు. ఇటీవలే భారతీ ఎయిర్‌టెల్ తమ ప్రీపెయిడ్ మొబైల్ రిచార్జ్ ప్లాన్ల ధరల్ని దాదాపు 4-5 శాతం పెంచిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఇక్కడ సీవోఏఐ డిజీకామ్ సదస్సు 2026 సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ.. 'స్వల్పంగా టారిఫ్‌లు మారుతున్నాయి. కానీ సాధారణంగా మీరు ఎప్పుడూ చూసే రీతిలో మాత్రం నిర్మాణాత్మక పెంపులుండవు' అని కస్టమర్లకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. నిజానికి ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల వల్లే ఈ సవరణలని స్పష్టం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్ధంలో టెలికాం సంస్థలు టారిఫ్‌లను సుమారు 15 శాతం పెంచవచ్చన్న అభిప్రాయాలను ఇండస్ట్రీ విశ్లేషకులు వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

దీంతో త్వరలోనే మిగతా సంస్థలూ చార్జీల పెంపు దిశగా వెళ్తాయా? అన్న అంచనాలు మార్కెట్‌లో నెలకొన్నాయి. ఇదిలావుంటే వొడాఫోన్ ఐడియాలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సంస్థపై కేంద్రం నమ్మకంతో ఉన్నదని, దాన్ని నిలబెట్టుకునేలా పనితీరును మెరుగుపర్చడంపైనే దృష్టిపెట్టామని కిశోర్ చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో తమ సబ్‌స్క్రైబర్లు పెరిగిన విషయాన్ని గుర్తుచేశారు. టెలికాం రెగ్యులేటర్ ట్రాయ్ విడుదల చేసిన ఇటీవలి నివేదిక ప్రకారం గత నెల వొడాఫోన్ ఐడియా మొబైల్ వినియోగదారులు లక్షకుపైగా పెరిగారని తేలింది.

# ఔషధ తయారీ హబ్‌గా 'హైదరాబాద్'




**పెన్ సత్తా, ఏప్రిల్ 24:**వ్యాధుల చికిత్స, ఔషధ తయారీలో హైదరాబాద్ ప్రపంచానికి విశ్వసనీయ కేంద్రంగా ఉందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం హైటెక్స్‌లో జరుగుతున్న ఇండియా ఫార్మా ఎక్స్‌పో-2026 కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రం ఫార్మా, హెల్త్ కేర్ రంగాల్లో అగ్రగామిగా నిలిచి ప్రపంచానికి నాణ్యమైన మందులు, వ్యాక్సిన్లను అందిస్తున్నదని తెలిపారు.

రాష్ట్రంలో 1500కు పైగా యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్, బల్క్‌డ్రగ్స్, వ్యాక్సిన్లు, మెడికల్ పరికరాలు తదితర తయారీ యూనిట్ల బలమైన వ్యవస్థ ఉందని వివరించారు. 80కు పైగా టెస్టింగ్ సెంటర్లు, 50 వేలకు పైగా మెడికల్ షాపులు ఉన్నట్టు వెల్లడించారు. మెడికల్, ఫార్మా రంగాల్లో ప్రపంచం హైదరాబాద్ వైపు చూస్తున్నదని.. నాణ్యత, భద్రత, పారదర్శకత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ఆయన ఫార్మా సంస్థలకు సూచించారు. నకిలీ, నాసిరకం ఔషధాలు ప్రజారోగ్యానికి పెద్ద ముప్పు అని, దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని హెచ్చరించారు.

## కార్మిక హక్కుల పోరాట యోధుడు సంజయ్ సింగ్వి

- మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి



**మహబూబాబాద్ జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 24** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ అఖిలభారత కార్యదర్శి సంజయ్ సింగ్ వి కార్మిక హక్కుల పోరాట యోధుడు అని ఆ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సంజయ్ సింగ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుంగా పూలే విగ్రహాశీ వద్ద ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు . అనంతరం రవి మాట్లాడుతూ బొంబాయి నగరంలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన ఉన్నత చదువులు చదివి సుప్రీం కోర్టు లాయర్ గా ఎదిగారని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు,పని గంటల అమలు, యూనియన్ ఏర్పాటులాంటి అన్నో కేసులు సుప్రీంకోర్టులో వాదించి కార్మిక అనుకూల తీర్పులు రావటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఆయన హమాలీ మున్సిపల్, బొగ్గు గనులు హార్బర్స్ వర్కర్,చేనేత వర్కర్స్ యూనియన్, దేవాలయాల క్లీనింగ్ వర్కర్స్ యూనియన్, జూట్ మిల్ వర్కర్స్ యూనియన్, అస్సాం టీ తోటల కూలీల యూనియన్,ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ సంఘాలు ఏర్పాటుచేసి వాటికి గౌరవ అధ్యక్షుడిగా కొనసాగినారు.అన్ని వర్గాల కార్మికు హక్కుల కోసం నిరంతరం పోరాడాడని అన్నారు. బొంబాయి, కలకత్తా, చెన్నై,ఢిల్లీ,అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, రాంచి, రాయపూర్,బిలయి,అస్సాం లాంటి నగరాలలో కార్మికుల తో యూనియన్లను ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారని గుర్తుకు చేశారు. గత సంవత్సరం క్యాన్సర్ క్యాన్సర్ బారిన పడ్డ సింగ్వి మన నుండి భౌతికంగా దూరమయ్యారని,ఆయన ఆశయాలను సాధించడానికి కార్మికుల హక్కులను కాపాడటానికి ఆయన మార్గంలో నడవాలని కోరారు.ఆయన స్ఫూర్తితో పోరాడాలని అదే ఆయనకు నిజమైన నివాళి అని రవి కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో ¯బషఊ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న, బైరి శ్రీనివాస్, మాచర్ల మురళి తో పాటుగా వెంకన్న, జగన్, యాకయ్య, లక్మి, యకమ్మ, మల్లమ్మ యాకలక్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## దత్త సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ మండల కృష్ణవేణి కి శ్రీ సాయి విద్యా భారతి ఉత్తమ జాతీయ సేవా పురస్కారాన్ని అందజేసిన జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ





**పెన్ సత్తా, ఏప్రిల్ 24** పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణములోని ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోజు గురు నక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం నుంచి శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేక అర్చన పూజా కార్యక్రమాలు జరిగినాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి యాలకుల దండలు సమర్పించారు. అనంతరం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ మండవ కృష్ణవేణి శ్రీ దత్త సాయి కి ప్రత్యేక పూజలు జరిపినారు, దాతల సహకారంతో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ పూసపాటి బాలాజీ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ మండల కృష్ణవేణి కి శ్రీ సాయి విద్యా భారతి ఉత్తమ జాతీయ సేవా పురస్కారమును అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. గత 20 సంవత్సరములుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దుతూ సమాజానికి దేశభక్తి పరులైన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ప్రత్యేక కృషి చేశారని, ఆమె దగ్గర చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలియజేశారు. సేవకులు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశామని ట్రస్ట్ చైర్మన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పట్టణ పుర ప్రముఖులు అయినవోలు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు శాశ్వత పరిష్కారం కావాలి

- ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు
- శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం బాధాకరం
- ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం స్పందించాలి
- ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి రంగయ్య



**కొత్తగూడెం పెన్ సత్తా, ఏప్రిల్ 24:** సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడటం అత్యంత బాధాకరం అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం కొత్తగూడెం బస్టాండ్ ఎదుట రెండోవరోజు చేస్తున్న శాంతియుత ధర్నాలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని గత రెండు రోజులుగా డిపో ఎదుట నిలబడి శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని,వీరి పోరాటానికి మద్దతుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె చేస్తున్నటువంటి ఆర్టీసీ కార్మికులు మనోవేదనకు గురై మనస్తాపం చెందుతున్నారన్నారు. ప్రభుత్వం ఆలోచించి త్వరితగతిన వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో గొప్ప పోరాటాలు చూసామని, తెలంగాణ సాయుధ పోరాటం ఒకటి పోరాటాలతో తెలంగాణ సాధించుకున్నదన్నారు. తిరిగి సమస్యలతో ఆత్మబలిదానాల కోసం కాదు అని పేర్కొన్నారు. కార్మిక సోదరులారా దయచేసి ఏ ఒక్కరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 12 ఏరియాలో ఆర్టీసీ కార్మికులకు నిలుస్తామని, ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,నాయకులు కత్తెర్ల రాములు,గాంధీ, మండల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఆరవ రోజుకు చేరుకున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



**వరంగల్ పెన్ సత్తా, ఏప్రిల్ 24** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో అరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి గం॥ 4-00లకు నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు: స్థానార్చన జరిపి ఉదయం అమ్మవారికి వల్లకీ సేవ, సాయంకాలం శేషవాహన సేవ పై అమ్మవారికి ఊరేగింపు జరిపారు. పల్లకిలో సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి సమస్త భోగాలు సమకూరుతాయి. ప్రజలు వారికి బ్రహ్మరథం పడతారు. శేషవాహనంపై సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి కుండలినీ శక్తి జాగృతమై సకల సిద్ధులు సమకూరుతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

ఈ రోజు విద్యారణ్య జయంతి ని పురస్కరించుకొని భద్రకాళీ దేవస్థానం ప్రధాన రహదారి కూడలిలోని విద్యారణ్యుల విగ్రహానికి పుష్పమాల సమర్పించి విద్యారణ్య ఉత్సవాలను ప్రారంభించారు. మాలిక్ ఖాఫర్ దండయాత్రలో కాకతీయ సామ్రాజ్యం చిన్నాభిన్నమై సనాతన ధర్మం దేశంలో పతనావస్థకు చేరుకున్న తరుణంలో విద్యారణ్యుడు ప్రజలను జాగరూకులను చేసి వెన్నుతట్టి హరిహర బుక్కరాయల ద్వారా అనెగొంది వద్ద విజయనగర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన హైందవ సాంస్కృతిక పునరుజ్జీవన నిర్మాణకర్త శ్రీ విద్యారణ్యులు. ఇతను వరంగల్ వాసి కావడం గర్వకారణం. నాలుగు వేదాలకు భాష్యాలు రాసి వేద విజ్ఞానాన్ని ప్రజల ముంగిటకు తెచ్చి సకల జనులు దక్షిణా పథం మొదలుకొని సమస్త భారతావనిలోని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లే విధంగా బాటలు వేసిన మహనీయులు శ్రీ విద్యారణ్యులు. దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీ శారదా పీఠాన్ని శృంగేరీ మహాసంస్థానంగా తీర్చిదిద్ది ధర్మసంస్థాపనలో శృంగేరీ పీఠాన్ని మకుటాయమానంగా చేసిన మహాఘనుడు శృంగేరీ 12వ పీఠాధిపతులు శ్రీ విద్యారణ్యులు.

ఈ రోజు బ్రహ్మోత్సవములకు కమ్మసేవా సంఘం, వరంగల్ వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ రోజు బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న కమ్మసేవా సంఘం ప్రముఖులలో అధ్యక్షులు శ్రీ రావిపాటి వెంకటేశ్వర్రావు అధ్వర్యవమున ముఖ్య అతిథులుగా ధర్మకర్త శ్రీమతి నార్ల సుగుణ, డా॥ పాతూరి విష్ణుప్రియారావు- డా॥ ఉషబాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గంగవరపు శ్రీ రామకృష్ణ ప్రసాద్, పూర్వ అధ్యక్షులు శ్రీ మందటి కోటేశ్వరరావు, మండపల్లి కిష్టయ్య, ఉపాధ్యక్షులు కాపా వెంకటేశ్వర్లు, త్రిపురనేని సుబ్రహ్మణ్యం, పూనాటి హరిబాబు, యలమంచిలి వెంకట కృష్ణారావు, బండ్ల రవీంద్రబాబు, కొల్లి అనిల్ కుమార్, ఉమినేని శ్యాం, ధనేకుల రాంబాబు, శ్రీధర్, గూడవల్లి శ్రీహరి, భవాని, పూనాటి గాంధీ, పోటు రమణయ్య, గల్లా కొండలరావు, కూండ్ల చంద్రశేఖర్, మలినేని కృష్ణ, శ్రీమతి కిరణ్మయి, ముప్పసాని విజయలక్ష్మి, బండ్ల రత్నకుమారి, వెల్లంకి మాధురి, శాఖమూరి పద్మజ, కొల్లి సౌజన్య తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం కమ్మసేవా సంఘం వారు నిర్వహించిన రుచికరమైన అన్నప్రసాద వితరణ భక్తుల ప్రశంసలకు పాత్రమయ్యింది.

సాయంకాలం అమ్మవారి శేషవాహన సేవ కురమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ మరుపల్లి రవి అధ్వర్యంలో నిర్వహించబడింది.

## KTR ను కలిసిన విద్యార్థి నేత పస్తం అనిల్



**పెన్ సత్తా, ఏప్రిల్ 24**ఈరోజు హైదరాబాద్ లోని నందినగర్ ఖజ= గారి నివాసం లో ఖు= గారిని కలసి నాయకుడు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల గురుంచి మరియు ఇంటగ్రాటెడ్ స్కూల్ నిర్వహించడం జాప్యం చేస్తున్న ప్రభుత్వం ను ఏండా కడుతున్నాము అని తెలియజేయడం జరిగింది

## తెలంగాణ ఎస్సీ అండ్ ఎస్టీ జిల్లా అధ్యక్షులుగా ఏంఆర్ రవిందర్ సెక్రటరీ బోట్ల రాజేశ్వర్

- భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా బాలెంల దుర్గయ్య సెక్రటరీ కే యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక



**అడ్డగూడూర్ మండల పెన్ సత్తా, ఏప్రిల్ 24** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 202/2010 యాదాద్రి భువనగిరి జిల్లా సర్వసభ్య సమావేశం భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ దగ్గర అచ్యుత్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆయనతో పాటు టీజీఎస్పడీసీల్ కంపెనీ సెక్రటరీ ఎస్.రాములు ట్రాన్స్కో ప్రెసిడెంట్ పి రాజనర్సు, సరూర్ నగర్ ప్రెసిడెంట్ పి రవీందర్ హప్సిగూడ సర్కిల్ ప్రెసిడెంట్ ఇ జనార్ధన్ భువనగిరి ఏఇ సాయి కృష్ణ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా మరియు భువనగిరి డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ కార్మికుల పక్షపాతిగా పనిచేస్తూ ట్రేడ్ యూనియన్లకు దీటుగా కార్మికుల సమస్యలపై పోరాడుతుందని గుర్తు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎంఆర్ రవీందర్ జిల్లా సెక్రెటరీగా బొట్ల రాజేశ్వర్ చీఫ్ అడ్వైజర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే నరసింహ వైస్ ప్రెసిడెంట్లుగా వంగాల మల్లేష్, చీఫ్ అడ్వైజర్ పాపులు ఆడెపు శ్రీకాంత్ అసిస్టెంట్ సెక్రెటరీగా నల్ల మహేష్ జిల్లా సలహాదారు పాపులు తదితరులను ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు..

భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా బాలెంల దుర్గయ్య, డివిజన్ సెక్రెటరీగా కందుకూరు యాదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల నరేష్,వైస్ ప్రెసిడెంట్ పొడిచేటి మహేష్, గోవర్ధన్ బద్దుల శివ తదితరులు ను ఎన్నుకోవడం జరిగింది.

# రైతుకు కష్టముంటే... హెరిటేజ్ మీ ఇంటికే!



## రీజినల్ మేనేజర్ తులసి నాయుడు

**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఏప్రిల్ 24:**రైతు కష్టాల్లో ఉంటే వెంటనే అండగా నిలిచే సంస్థగా హెరిటేజ్ నిలుస్తోందని రీజనల్ మేనేజర్ తులసినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం యర్రవరం గ్రామంలో స్థానిక డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషుతో కలిసి పర్యటించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన పాడి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. హెరిటేజ్ పాలు సరపర చేస్తున్న పాడి రైతు అప్పికొండ బాబురావు ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చే ధైర్యం చెప్పారు. ఆయన భార్య సన్యాసమ్మకి రూ.50 వేలు చెక్కును అందించారు.

ఈ సందర్భంగా తులసినాయుడు మాట్లాడుతూ హెరిటేజ్ ద్వారా ఉపాధి పొందుతున్న పాడి రైతులను అభినందించారు. పాలు ఉత్పత్తి చేసే రైతులకు మార్కెట్, స్థిరమైన ఆదాయం కల్పిస్తూ హెరిటేజ్ ఒక భరోసా వేదికగా మారిందన్నారు. రైతు కుటుంబాలకు కష్టకాలంలో తోడుగా నిలవడం హెరిటేజ్ బాధ్యతగా భావిస్తుందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ హెరిటేజ్ తమకు ఒక వరంలా మారిందని పేర్కొన్నారు. పాలకు సరైన ధర, సమయానికి చెల్లింపులు అందిస్తూ తమ జీవనోపాధిని బలపరుస్తోందన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు కూడా సంస్థ అండగా నిలవడం తమకు నమ్మకాన్ని ఇస్తోందని చెప్పారు. స్థానిక డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తూ, పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రైతుల జీవితాలను మెరుగుపరచడం లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లాలో అన్ని డెయిరీ కంటే హెరిటేజ్ రైతులకు అధిక ధర చెల్లిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు, సహజ మరణానికి 50 వేలు అందించి రైతులకు హెరిటేజ్ అండగా ఉంటుందని తెలిపారు. హెరిటేజ్ కు అధిక పాలు అందించిన ఏ సాయి కోటి, కే నాగేశ్వరరావు, రమణాజీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాము, గోవింద్, నాగేశ్వరరావు, వెంకటి, రమణ, సత్తిబాబు, అచ్చం నాయుడు, మంగ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం సంక్షోభంలో లేదు రైతు సంక్షోభంలో ఉన్నాడు

- సామ్రాజ్యవాద అనుకూల ఒప్పందాలతో తీవ్ర నష్టం
- కార్పొరేట్ల కోసమే బీజేపీ ఒడంబడికలు
- అమెరికాతో ఒప్పందాన్ని తిప్పికొట్టకపోతే రైతులు ఆత్మహత్యల పాలే..!
- ట్రంప్ ఏకపక్ష ఒడంబడికను మోడీ విజయంగా పేర్కొనటం విడ్డూరం
- ఉత్పత్తిదారులకు నష్టంచేసే ఒప్పందాలను ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలి
- తెలంగాణ రైతుసంఘం 3వ మహాసభ సెమినార్లో ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్



**భద్రాద్రి కొత్తగూడెం పెన్ సత్తా, ఏప్రిల్ 24:** సామ్రాజ్యవాద అనుకూల ఒప్పందాలు భారతదేశంలో ఉత్పత్తిదారులు, రైతులకు తీరని నష్టమని ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ పేర్కొన్నారు. ఐక్య పోరాటాలతో ఈ ఒడంబడికలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకించకపోతే రైతులు ఆత్మహత్యల పాలుకాక తప్పదని హెచ్చరించారు. కార్పొరేట్ల కోసమే బీజేపీ ఈ డీల్స్ చేసుకుంటోందని తెలిపారు. కొత్తగూడెంలోని సామినేని రామారావు నగర్, కాసాని ఐలయ్య ప్రాంగణంలో కొనసాగుతున్న తెలంగాణ రైతుసంఘం మూడో మహాసభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ అధ్యక్షతన మహాసభలో భాగంగా శుక్రవారం రెండోరోజు ఏర్పాటు చేసిన 'భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలు – వ్యవసాయరంగంపై ప్రభావం' సెమినార్ లో విజూకృష్ణన్ మాట్లాడుతూ... 1936లో ఏఐకేఎస్ ఏర్పడినప్పుడు ఏ సామ్రాజ్యవాదంపై పోరాడమో... ఇప్పుడు అదే పరిస్థితి దేశంలో ఉందని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూలసంస్థ నాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి మద్దతు ఇచ్చిందన్నారు. సరళీకరణ ఆర్థిక విధానాల కారణంగా అమెరికా–బ్రిటన్ ఒప్పందాలు ఉత్పత్తిదారులు, రైతుల ప్రయోజనాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ట్రంప్ ఏకపక్షంగా ఒడంబడిక ప్రకటించిన వెంటనే నరేంద్రమోడీ ఎక్స్ లో విజయం సాధించినట్లు ప్రకటించటం విడ్డూరమన్నారు. ఏ రకంగా విజయం సాధించినట్లో తెలపాలని ప్రశ్నించారు. మనదేశ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేస్తే 18శాతం పన్ను వేస్తున్నందుకా..?! 'అమెరికా ఉత్పత్తులు భారతదేశం సున్నా పన్నుతో దిగుమతి చేసుకుంటున్నందుకా?! అని నిలదీశారు. ఈ ఒడంబడికపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ ఈ ఒప్పందంలో వ్యవసాయ ఉత్పత్తులు లేవని పార్లమెంట్లో ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. అమెరికాలో ఉత్పాదకత, సబ్సిడీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఆ దేశంలో ఏటా ఒక్కో రైతుకు సగటున రూ.20 లక్షలకు పైగా సబ్సిడీలు లభిస్తుంటే మనదేశంలో సగటున రూ.34 వేలు మాత్రమే వస్తున్నట్లు చెప్పారు. యూరోపియన్ యూనియన్ లోనూ బడ్జెట్ లో వ్యవసాయ కేటాయింపులు చాలా ఎక్కువ అన్నారు. ఈ ఏడాది మన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి రూ.1.37 లక్షల కోట్లు కేటాయించారని, ఇదీ మొత్తం బడ్జెట్లో 2.5% మాత్రమేనని తెలిపారు. విదేశీ ఒప్పందాలతో భారతీయ రైతులకు తీరని నష్టమని విజు కృష్ణన్ అన్నారు. శ్రీలంక లాంటి చిన్నదేశంతో రబ్బర్, ఇతర ఉత్పత్తుల విషయమై ఒప్పందం చేసుకున్నప్పుడు కేరళ తదితర రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగిన విషయాన్ని ప్రస్తావించారు. బ్రిటన్, న్యూజిలాండ్ నుంచి మనదేశానికి వ్యవసాయ ఉత్పత్తులు వస్తే చిన్నసన్నకారు రైతులు దెబ్బతినే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పత్తిపై ఉన్న 11శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేస్తే 200 శాతం అదనంగా 40 లక్షల బేళ్ల పత్తి వచ్చిందన్నారు. దీనివల్ల భారత రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. సోయాబీన్, మొక్కజొన్న మద్దతు ధర కంటే తక్కువగా అమ్ముకుంటున్న పరిస్థితి ఉందన్నారు. మొక్కజొన్నలు క్వింటాకు రూ.2,400 మద్దతు ధర ఉంటే రూ.1700 కూడా రావట్లేదని తెలిపారు. న్యూజిలాండ్ నుంచి పాల ఉ త్పత్తులు వస్తే పాడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. పాల ఉత్పత్తి దేశాలు కేవలం 6శాతం మాత్రమే వారి స్వీయ అవసరాలకు వాడుతున్నాయని, మిగతా పాడినంతా మనదేశానికి పంపితే రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. తెలంగాణ నుంచి మామిడిని ఎగుమతి చేస్తామని, మామిడితో పాటు బాదం, వాల్ నట్స్, యాపిల్ వంటివన్నీ ఈ ఒప్పందం కారణంగా దిగుమతి అవుతాయన్నారు. అందుకే గతంలో మూడు వ్యవసాయ నల్ల చట్టాలు వచ్చినప్పుడు 13 నెలల పాటు 736 మంది రైతులు ప్రాణాలు బలిపెట్టి ఆ చట్టాలను తిప్పికొట్టారన్నారు. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీల కోసం మన భారత ప్రభుత్వం ఆ ఒప్పందాలను చేసుకుంటుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా మహారాష్ట్రాలోని విదర్భా వెళ్లి పరిశీలన చేస్తే ఇటీవలికాలంలో వెయ్యి మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడైందన్నారు. సామ్రాజ్యవాదానికి అనుకూలంగా పాలకులు ఇటువంటి ఒడంబడికలు, నిర్ణయాలు తీసుకుంటే రైతులు ఆత్మహత్యల పాలుకాక తప్పదని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా, సెంట్రల్ కార్మికసంఘాలు, వ్యవసాయ కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మేధావులను కలుపుకొని చంపారన్ తరహా ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పంటమార్పిడి ఉద్యమంలా సాగాలి

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

రైతుల మేలు కోసం ప్రభుత్వాలు మెరుగైన విధానాలు తీసుకురావాలి

ఈ మహోద్యమంలో రైతుసంఘాలూ పాలు పంచుకోవాలి

అధిక రసాయనాల వాడకం వల్ల మానవాళి మనుగడకే ప్రమాదం

లి వ్యవసాయం సంక్షోభంలో లేదు... సంక్షోభంలో ఉన్నది రైతు మాత్రమే..లి

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య

రైతులు ఏండ్ల తరబడి ఒకే పంటలను సాగు చేస్తుండటం, దిగుబడి కోసం అధిక రసాయనాల వాడకం వల్ల మానవాళి మనుగడకే ప్రమాదం పొంచి ఉందనీ, ఈ నేపథ్యంలో పంటమార్పిడిని ఒక ఉద్యమంలా చేపట్టాలని రాష్ట్ర రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా ఈ మహోద్యమంలో ప్రతి పౌరుడూ పాలుపంచుకోవాలనీ, రైతు సంఘాలు కూడా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సామినేని రామారావునగర్ లోని కాసాని అయిలయ్య ప్రాంగణంలో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు అధ్యక్షతన 'తెలంగాణలో పంట మార్పిడి– ప్రభుత్వాలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. అందులో ముఖ్య వక్తగా పాల్గన్న జానయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నేటి వరకు మన దేశ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను సమగ్రంగా వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ఆహార ధాన్యాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ఆనాటి యూఎస్ఎస్ఆర్ నేటి రష్యాను తొలి ప్రధాని మోడీ సందర్శించి వచ్చి పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించారని తెలిపారు. అందులో భాగంగానే సాగునీటి వనరులను ప్రజలకు అందుబాటులోకి తేవడం, ప్రాజెక్టులు కట్టడం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారని తెలిపారు. 1950 నుంచి 1991 వరకు వ్యవసాయరంగం బలోపేతంపై సమగ్ర విధానం ఉండేదని గుర్తుచేశారు. దాని ద్వారా మన దేశం ఆహారపంటల ఉత్పత్తిలో స్వయంసంవృద్ధి సాధించిందని తెలిపారు. సంస్కరణల అమలు తర్వాత ఎరువుల వాడకం, నూతన వంగడాలు, బీటీ విత్తనాల వాడకం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. సాంప్రదాయ విత్తనాల వాడకం, పంటల సాగు మరుగునపడిపోయిందన్నారు. దీంతో వ్యవసాయంలో సాగు ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గటం ప్రారంభమైందన్నారు. సంస్కరణల తర్వాత విద్య, వైద్య రంగాలు దాదాపు ప్రయివేటుపరం అయ్యాయన్నారు. రైతులు తమ కుటుంబ వైద్యం కోసం, పిల్లల చదువుల కోసం 60 నుంచి 70 శాతం ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి దుస్థితి వచ్చిందని తెలిపారు. తమ కాలంలో ఒకటో తరగతి నుంచి పీజీ వరకు ఉచిత విద్య ఉండేదని గుర్తుచేశారు. కుటుంబ ఆదాయం–ఖర్చుల మధ్య భారీ వ్యత్యాసాల వల్ల రైతులు క్రమంగా సంక్షోభంలోకి కూరుకుపోవడం మొదలైందన్నారు. దీంతో విధిగా రైతులు అప్పులు చేయడం మొదలుపెట్టారనీ, పంటలు పండక, వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి రావడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి పోవాలని ఆకాంక్షించారు.

వరి, గోధుమ పంటలకు మాత్రమే అధిక సబ్సిడీలు, పథకాలు ఉండటం కూడా ఆ పంటల సాగువైపు రైతులు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. 30 ఏండ్ల కిందటి వరకు కూడా గ్రామాల్లో చిరుధాన్యాలు, పొద్దుతిరుగుడు, తదితర పంటలను విస్తారంగా పండిచేశారనీ, పంటలసాగులో సమతుల్యత ఉండేదని గుర్తుచేశారు. రైతులు ఒకే పంటను ఏండ్ల తరబడి సాగుచేయడం, ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స విపరీతంగా వాడటం వల్ల జీవవైవిధ్యంలోనూ మార్పులు వచ్చాయని తెలిపారు. గాలి, నేల, నీరు కాలుష్యం అయిపోయాయని వాపోయారు. గతంలో ప్రజల ఇండ్ల మధ్య ఊరపిచ్చుకలు, గువ్వలు, గోరెంకలు సందడి చేసేవానీ, పంటల సాగులో రసాయనాల వాడకం పెరిగిన తర్వాత అవి అంతరించిపోయే దశకు చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాదు రసాయన ఎరువులతో పండిన పంటలు తినడం వల్ల మనుషుల్లో సంతానలేమి సమస్యలు, క్యాన్సర్ వ్యాధులు, డయాబెటిస్, తదితర వ్యాధులు వస్తున్న విషయాలను కూలంకషంగా వివరించారు. ఇలాగే పరిస్థితి ఉంటే మనిషి మనుగడకే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. వ్యవసాయం ఇప్పటికీ, ఎప్పటికీ లాభసాటి రంగమేననీ, అయితే, రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నాడని నొక్కి చెప్పారు. ప్రభుత్వ విధానాల్లో సమతుల్యత లోపించడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రైతును గట్టెక్కించేందుకు పాలకులు వ్యవసాయ విధానంలో మార్పులు తేవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం పంటల మార్పిడిపై చేస్తున్న కృషిని వివరించారు. వరి, గోధుమ పంటల సాగు ద్వారా వచ్చే ఆదాయం ఇతర పంటల ద్వారా కూడా వస్తుందనే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. రసాయన ఎరువులకు సబ్సిడీలు తగ్గించి, బయో ఫెర్టిలైజర్స్ ఎరువులపై సబ్సిడీలు ఇవ్వాలని సూచించారు. ప్రకృతి, ఆర్గానిక్ పద్ధతుల్లో సాగును ప్రోత్సహించాలన్నారు. రైతులు కూడా బ్లాక్స్, రెడ్ రైస్, పర్పుల్ రైస్, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను సాగు చేస్తే కూడా అధిక ఆదాయం వస్తుందనే విషయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వాలను కోరారు. రైతులకు పండించిన పంటకు సరైన ధర లభిస్తే పంటల మార్పిడి వైపు ఆలోచిస్తారని తెలిపారు.

రైతులకు తమ యూనివర్సిటీ ద్వారా విత్తనాలు అందజేస్తున్నామని జానయ్య వివరించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యనభ్యసించే విద్యార్థులు, వ్యవసాయ అధికారులతో టీమ్ లను ఏర్పాటు చేసి ఏప్రిల్ 20 నుంచి మే 20వరకు పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతేడాది 35 వేల మందికి ఉ చితంగా విత్తనాలను అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ విత్తనాల సాగు ద్వారా వచ్చిన దిగుబడి మార్కెట్లో అమ్మొద్దనీ, వాటిని తిరిగి సహచర రైతులకు విత్తనాలుగా వాడేందుకు ఇవ్వాలని రైతులకు సూచించగా, 25 శాతం మంది రైతులు అమలు చేయడం గొప్ప విషయమని తెలిపారు. వాటిని నాలుగేండ్లు వరుసగా వాడితే రాష్ట్రమంతటా రైతుల పండించే పంటల నుంచే విత్తనాలను ఎంపిక చేసుకోవచ్చుననీ, ఒకసారి దిగుబడి వచ్చిన విత్తనాలను మూడు, నాలుగు పంటల వరకు వాడుకోవచ్చునని వివరించారు. దీని ద్వారా అధిక ధరకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన అవసరం రైతులకు ఉండదని చెప్పారు. ఈ ఏడాది తక్కువ ధరకు 1,40,000 వేల మంది రైతులకు విత్తనాలు అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. 30 వేల మంది యువ రైతులను గుర్తించి సాయిల్ హెల్త్ టెస్టులపై అవగాహన కల్పిస్తున్న తీరును వివరించారు. ఒక్కో యువరైతు పది మంది రైతుల భూముల్లో సాయిల్ టెస్టులు చేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతిమంగా రైతులు, ప్రజలు, ప్రతి ఒక్కరూ పూనుకుంటేనే పంటల మార్పిడిని విజయవంతంగా పూర్తిచేయగలుగుతామని తెలిపారు. ఈ సెమినార్లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, సీనియర్ నేతలు సారంపల్లి మల్లారెడ్డి, జంగారెడ్డి, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, మహిళా రైతుల రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, రాష్ట్ర నాయకులు మూఢ శోభనా నాయక్, మచ్చా వెంకటేశ్వర్లు, నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి చెంప చెల్లుమనేలా హైకోర్టు తీర్పు.....

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి.....
### మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్..



**పెన్ సత్తా, ఏప్రిల్ 24** తెలంగాణ రాష్ట్ర దురదృష్టం ఏంటంటే ఓటుకు నోటు దొంగనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి అవడం అని అడ్డగూడూర్ మండల కేంద్రములో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ లు అన్నారు. రేవంత్ రెడ్డి తప్పు చేసి జైలుకు పోయివచ్చినట్లు అందరు అలాగే తప్పు చేస్తారని భావించి నన్ను ఎలాగు జైలుకు పంపారో అలాగే కేసిఆర్, కేటిఆర్,హరీష్ రావులను ఎలాగైనా ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశంతో పదే పదే వారిపై తప్పుడు కేసులు పెడుతునాన ఇబ్బందులకు గురిచేస్తుంటే హైకోర్టు రేవంత్ రెడ్డికి చెంప చెల్లుమనేలా తీర్పును ఇచ్చిందని ఆయన అన్నారు. తెలంగాణ రైతన్నలు వరిసాగు కోసం పలుఇబ్బందులు పడుతుంటే నీళ్ళను వదలలేని నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. మనం 1000 నుండి 2000 వేల స్కోయర్ పీట్ల భవనం నిర్మిస్తే నే పిల్లర్లు ఒకటో రెండో కుంగుతాయని అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు 94 వేల కోట్లతో ప్రపంచంలోనే పెద్ద ఎత్తున మోటార్లు పెట్టిన రైతులకు మేలు చేసే మహోన్నతమైన కార్యక్రమం చేపట్టినప్పుడు అందులో రెండు పిల్లర్లు కుంగిపోతే ఇదే అదునుగా పదే పదే తప్పుడు ప్రచారాలు పాలనను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి అస్సలు తెలంగాణ ప్రజలకు అవసరం లేని విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాలాయాపన చేస్తూ రోజులు గడుపుతున్నారని ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నావని రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రైతులకు రైతు బంధు భరోసాను ఒక ఎకరం వరకే వేసి మోసం చేయడం ఎందుకు అర్హులందరికీ రైతు బంధును వెంటనే రైతుల అకౌంట్స్ లలో జారీచేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఈ అసత్య ఆరోపణలు చేయడం మానుకోని పాలనపై అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ చేసిన అభివృద్ధి పనులు ఏంటని ప్రశ్నించారు. అబద్దపు మోసాల హామీలు గత ప్రభుత్వంలో అభివృద్ధి చేసిన నాయకులపై బురద జల్లడం లాంటి పనికిమాలిన పనులు తప్పా తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు ఏం లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్,మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,సర్పంచులు మందుల రేణుక కిరణ్,మాజీ కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోని,బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు లింగాల అశోక్ గౌడ్,ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,వెంపర్ల నర్సిరెడ్డి, జక్కుల రవి, జక్కుల యాదగిరి,దాసరి బాలరాజు,పిల్లి గంగయ్య,పోన్నాల నవీన్ కుమార్,చిప్పలపల్లి నరేందర్,గూడెపు పరమేష్,బాలెంల బాబురావు, పయ్యావుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం లేకుండా శంఖుస్థాపనపై రైతుల ఆగ్రహం!!



**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఏప్రిల్ 24**రాంబిల్లి మండలంలోని పలు గ్రామాల్లో 320 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 6.5 గిగావాట్ల రెన్యూ సోలార్ ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేయడాన్ని రైతులు, సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు.? సుమారు 120 ఎకరాలకు పైగా సాగుభూములకు నష్టపరిహారం ఇంకా చెల్లించలేదని, కొబ్బరి, జీడి, మామిడి తదితర తోటలకు కూడా పరిహారం ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ శంఖుస్థాపన చేయడం సమంజసం కాదని ప్రశ్నించారు.?

ముందుగా రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి, అనంతరం మాత్రమే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. భూములు, ఇళ్లు, ఉపాధి కోల్పోయిన వారికి ఆర్ కార్డులు ఇచ్చి, కంపెనీలో శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

జూన్ నాటికి సుజల స్రవంతి ద్వారా నీరు అందిస్తామని చేసిన ప్రకటనపై కూడా సందేహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేని నేపథ్యంలో ఇది సాధ్యం కాదని పేర్కొన్నారు.

సుజల స్రవంతి ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ మార్చి, భూ సేకరణ చట్టాన్ని అమలు చేసి రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని, బడ్జెట్‌లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.?

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం. అప్పలరాజు, డి. వెంకన్న, ఆర్. రాము, జీ. దేముడునాయుడు, ఈ. నరసింహమూర్తి పాల్గొన్నారు.

# జోరుగా డాలర్ బిలియనీర్లు

**2031నాటికి 51% పెరిగి దేశంలో 313 మందికి చేరవచ్చు**
**నైట్ ఫ్రాంక్ 20వ వెల్త్ రిపోర్ట్‌లో అంచనా**

ప్రస్తుతం అమెరికా, చైనా తర్వాత భారత్‌లోనే అత్యధికంగా డాలర్ బిలియనీర్లు. గడిచిన ఐదేండ్లలో దేశీయంగా 58 శాతం పెరిగిన సంఖ్య. ప్రపంచవ్యాప్తంగా యూహెచ్‌ఎన్‌డబ్ల్యూఐ జనాభాలో భారత్‌కు 6వ స్థానం. దేశంలో 35.4 శాతం అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ ముంబైకి చెందినవారే. సాంకేతిక, పారిశ్రామిక, క్యాపిటల్ మార్కెట్స్‌లో వేగంగా పెరుగుతున్న సంపద. డిజిటలైజేషన్, స్టాక్ మార్కెట్లు, ప్రైవేట్ క్యాపిటల్, కుటుంబ వ్యాపారాలు.. ఇలా అన్నీ సంపద సృష్టికి దన్నుగా నిలుస్తున్నాయి. భారత్‌లో సంపద పెరుగుదల.. విస్తరిస్తున్న దేశ ఆర్థిక వ్యవస్థను ప్రతిబింబిస్తున్నది. పెట్టుబడిదారులు, ఔత్సాహిక వ్యాపార–పారిశ్రామికవేత్తల్లో బలపడుతున్న నమ్మకానికీ అద్దం పడుతున్నది.
–శిశిర్ బైజల్, నైట్ ఫ్రాంక్ ఇండియా సీఎండీ



న్యూఢిల్లీ,: వచ్చే ఐదేండ్లలో దేశంలో సంపన్నుల సంఖ్య భారీగా పెరుగనుందని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఓ తాజా నివేదికలో అంచనా వేసింది. 2031నాటికి భారత్‌లో అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (నికరంగా రూ.282 కోట్లు, ఆపై సంపద కలిగినవారు–డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి మారకం విలువ ప్రకారం 30 మిలియన్ డాలర్లు, అంతకుమించి సొమ్మున్నవారు) సంఖ్య 26 శాతం ఎగబాకి 25,217 మందికి చేరవచ్చని గురువారం విడుదల చేసిన తమ 20వ వెల్త్ రిపోర్ట్ 2026 ఎడిషన్‌లో పేర్కొన్నది.అలాగే డాలర్ బిలియనీర్లు (రూ.9,400 కోట్లు సంపద కలిగినవారు–100 కోట్ల డాలర్ల సొమ్మున్నవారు) 51 శాతం ఎగిసి 313 మందికి పెరుగవచ్చున్నది. టెక్నాలజీ, ఇండస్ట్రియల్స్, డెట్–ఈక్విటీ, ఫారెక్స్, డెరివేటివ్స్, ఈటీఎఫ్, ప్రైమరీ, సెకండరీ మార్కెట్స్ వ్యాప్తంగా పెరుగుతున్న సంపద సృష్టే తమ అంచనాలకు కారణమని వివరించింది. కాగా, ప్రస్తుతం (ఈ ఏడాది ఆరంభంలో) భారత్‌లో అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (యూహెచ్‌ఎన్‌డబ్ల్యూఐ) 19,877 మంది ఉన్నారని, డాలర్ బిలియనీర్ల సంఖ్య 207గా ఉన్నదని నైట్ ఫ్రాంక్ ఈ సందర్భంగా తెలియజేసింది.అనిశ్చిత పరిస్థితుల్లోనూ..భౌగోళిక–రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పటికీ, వడ్డీరేట్ల పెరుగుదలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నా, ఆర్థిక ఒడిదుడుకులు చోటుచేసుకుంటున్నా.. ప్రపంచంలో సంపద సృష్టి నాటకీయంగా పెరుగుతూనే ఉన్నదని ఈ రిపోర్టులో నైట్ ఫ్రాంక్ అభిప్రాయపడటం గమనార్హం. కాగా, 2021లో 5,51,435గా ఉన్న ప్రపంచ యూహెచ్‌ఎన్‌డబ్ల్యూఐ జనాభా.. ఇప్పుడు 7,13,626కు చేరింది. ఇక అమెరికాలో ఇప్పుడు 914 మంది డాలర్ బిలియనీర్లున్నారని, చైనాలో 485 మంది ఉన్నట్టు నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. ఆ తర్వాత స్థానం భారత్‌దే (207)నని స్పష్టం చేసింది.

# అమెజాన్ ఇండియా రూ.2,800 కోట్ల పెట్టుబడి

**ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సుపై దృష్టి**




ఢిల్లీ: ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి, దేశ వ్యాప్తంగా తన కార్యకలాపాల నెట్‌వర్క్‌ను విస్తరించడానికి రూ.2,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నట్లు అమెజాన్ ఇండియా తెలిపింది. వ్యాపార విస్తరణ, ఏఐ ఆధారిత డిజిటలీకరణ, ఎగుమతుల వృద్ధి, ఉద్యోగ కల్పన వంటి ఇతర చర్యలపై దృష్టి సారిస్తూ, 2030 నాటికి భారత్‌లో 35 బిలియన్ డాలర్ల (సుమారు రూ.3.26 లక్షల కోట్ల)కు పైగా పెట్టుబడి పెడతామని గతంలో కంపెనీ ప్రకటించిన ప్రణాళికలో భాగంగానే తాజా పెట్టుబడి ఉంది. భారతదేశం అంతటా వినియోగదారులకు నిమిషాలు, గంటలు, రోజుల్లో సేవలు కొనసాగించేందుకు తన ప్రధాన, క్విక్ కామర్స్ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు అమెజాన్ తెలిపింది. ప్రాజెక్ట్ ఆశ్రయ్‌లో మరింత పెట్టుబడితో పాటు ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలను విస్తరిస్తామని.. వైద్య, ప్రమాద బీమాను మెరుగుపరుస్తామని పేర్కొంది. 10,000 మంది ఉద్యోగులకు, 2 లక్షలకు పైగా కమ్యూనిటీ సభ్యులు ప్రభుత్వ సామాజిక భద్రతా ప్రయోజనాలు పొందేందుకు వీలు కల్పిస్తామని అమెజాన్ వెల్లడించింది.
రూ.2,000 కోట్లకు కొనసాగింపుగా..2025లో కంపెనీ పెట్టిన రూ.2,000 కోట్ల పెట్టుబడికి కొనసాగింపుగా తాజా పెట్టుబడి ఉంది. ఆ పెట్టుబడితో దేశ వ్యాప్తంగా 17 కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు, 6 సార్టేషన్ కేంద్రాలు, 75 లాస్ట్–మైల్ డెలివరీ స్టేషన్లను ప్రారంభించినట్లు వివరించింది. 2025లోనే అమెజాన్ తన క్విక్‌కామర్స్ సేవ అయిన 'అమెజాన్ నౌ'ను కూడా ప్రారంభించింది. అప్పటి నుంచి సురక్షితమైన, వేగవంతమైన డెలివరీలను అందించడానికి కీలక నగరాల్లోని 300కు పైగా మైక్రో–ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలకు దీన్ని విస్తరించింది.
'2013లో అమెజాన్.ఇన్‌ను ప్రారంభించినప్పటి నుంచి భారత్‌లో అత్యంత సురక్షితమైన, వేగవంతమైన, విశ్వసనీయమైన కార్యకలాపాల నెట్‌వర్క్ నిర్మించాం. దేశంలో సేవలు అందించగల ప్రతి పిన్‌కోడ్‌లోని వినియోగదారులకు సేవలు అందిస్తున్నాం. ఈ నెట్‌వర్క్‌కు మా సిబ్బందే కీలకం. అందుకే మా ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సు విషయంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి మేము కట్టుబడి ఉన్నామ'ని అమెజాన్ ఇండియా, ఆస్ట్రేలియా ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ సింగ్ వెల్లడించారు.

# ఇరాన్ చాబహార్ పోర్ట్‌లో.. వాటాలు విక్రయించనున్న భారత్..?



ఇరాన్‌లోని చాబహార్ పోర్టు ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకొన్నాయి దాదాపు పదేళ్లు కావొస్తున్నా మౌలిక సదుపాయాల కల్పన పనులు ఓ కొలిక్కి రాలేదు. టెహ్రాన్‌పై అమెరికా ఆంక్షలతో భారత్ ఆ ప్రాజెక్టునే దిలించుకోవాలనుకుంటుదనే వార్తలు వస్తున్నాయి. చాబహార్ పోర్టు ప్రాజెక్ట్‌ను ఇరాన్ సంస్థకు విక్రయించేందుకు సిద్ధమవుతోందని ఆంగ్ల మీడియా కథనాలను బట్టి తెలుస్తోంది. ఈ పోర్ట్‌కు సంబంధించి అగ్రరాజ్యం ఇచ్చిన మినహాయింపులు ఈ ఏడాది 2026 ఏప్రిల్ 26తో ముగియనున్న నేపథ్యంలో ఈ కథనాలు వచ్చాయి. ఇండియా పోర్ట్స్ గ్లోబల్ చాబహార్ ఫ్రీజోన్ లో ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ కు ఉన్న వాటాను తిరిగి ఇరాన్ సంస్థకే విక్రయించేలా ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలుస్తోంది. ఇరాన్ దక్షిణ తీరంలోని చాబహార్ నౌకాశ్రయం
అభివృద్ధి ప్రాజెక్టులో భారత్ ప్రధాన భాగస్వామి. మధ్య ఆసియా దేశాలతో భారత్ వాణిజ్యం జరిపేందుకు ఈ పోర్టు ప్రధాన మార్గంగా ఉంది. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా అఫ్గానిస్థాన్‌కు భారత్ అందించే ఆహార ధాన్యాలను ఈ మార్గంలోనే పంపిస్తున్నారు. ఈ పోర్టు అభివృద్ధి, నిర్వహణలో మన దేశానిదే కీలక పాత్ర. ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెట్టింది. దీనికి సంబంధించి భారత్–ఇరాన్‌ల మధ్య 2016లోనే ఒప్పందం కుదిరింది.సమయం మించిపోతోంది: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలుప్రస్తుతం ట్రంప్ ఆంక్షల కత్తి వేలాడుతున్న నేపథ్యంలో చాబహార్ పోర్టు ప్రాజెక్టులో తన భాగస్వామ్యంపై భారత్ వివిధ అవకాశాలను పరిశీలిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఈ ప్రాజెక్టులో తన ప్రత్యక్ష ప్రమేయాన్ని ముగించే దిశగా.. గతంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం దాదాపు 120 మిలియన్ డాలర్లను బదిలీ చేసే ప్రక్రియలో ఉందని ఆ వార్తల సారాంశం. ఈ ప్రాజెక్టు నుంచి భారత్ వైదొలగాలని చూస్తోందనే కథనాలపై గతంలోనే విదేశాంగశాఖ కూడా స్పందించింది. దీనిపై అమెరికాతో సంప్రదింపులు జరుగుతున్నాయని వెల్లడించింది. మరిప్పుడు అమెరికా మినహాయింపులు రెండు రోజుల్లో ముగియనున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌తో యుద్ధంలో నిమగ్నమైన అమెరికా ఆ మినహాయింపులను పొడిగిస్తుందా..? అన్నది అనుమానమే.

## యూనియన్ బ్యాంక్ లాభం 5,316 కోట్లు

న్యూఢిల్లీ, : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.5,316 కోట్ల ఏకీకృత నికర లాభాలను ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ. 4,985 కోట్లతో పోలిస్తే 6.6 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.32,752.67 కోట్ల నుంచి రూ.31,851.15 కోట్లకు పడిపోయినట్టు వెల్లడించింది. ఏడాది క్రితం 3.6 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ గత త్రైమాసికానికిగాను 2.82 శాతానికి దిగొచ్చింది. అలాగే నికర ఎన్‌పీఏ 0.63 శాతం నుంచి 0.48 శాతానికి తగ్గింది. మరోవైపు, గతఏడాదికిగాను రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ రూ.5 డివిడెండ్‌ను బోర్డు ప్రతిపాదించింది.

## డైకిన్ నూతన ఎక్స్‌పీరియన్స్ సెంటర్

హైదరాబాద్,: ప్రముఖ ఏసీల తయారీ సంస్థ డైకిన్..హైదరాబాద్‌లో నూతన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. దక్షిణాది భారతంలో అతిపెద్ద ఈ సెంటర్‌ను శ్రీ కంఫర్ట్ ఎయిర్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ సంస్థ నిర్వహించనున్నది. ఈ సందర్భంగా డైకిన్ ఏసీ ఇండియా డైరెక్టర్ సంజయ్ గోయల్ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ఏండలు తీవ్రతరం కావడంతో ఏసీల వినిమయం భారీగా పుంజుకున్నదన్నారు. శ్రీకంఫర్ట్ ఎయిర్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ సీఈవో కల్యానరామన్ మాట్లాడుతూ..ప్రస్తుతం సంస్థలో 250కి పైగా ఉపాధి పొందుతున్నారని, 2030 నాటికి ఈ సంఖ్యను వెయ్యికి పెంచుకోనున్నట్టు ప్రకటించారు. అలాగే రూ.110 కోట్లుగా ఉన్న కంపెనీ టర్నోవర్ రూ.350 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు.

**ఆజాద్ మరో ఇంజినీరింగ్ యూనిట్**

## ప్రారంభించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




తెలంగాణను కేవలం తయారీ కేంద్రంగా కాకుండా 'గ్లోబల్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ సెంటర్'గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్‌లోని 'ఆజాద్–సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్'లో బేకర్ హ్యూస్ కోసం ప్రత్యేకంగా 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బేకర్ హ్యూస్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ 'మేక్ ఇన్ ఇండియా' ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌ను ఎంచుకోవడం తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని చెప్పారు. ఒకప్పుడు రక్షణ పరిశోధనా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే నిలయమైన హైదరాబాద్.. నేడు ప్రైవేట్ రంగంలోనూ ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిందన్నారు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో.. జాతీయ భద్రత కోసం అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆ దిశగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేసి.. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. 'అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'.. ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్ అండ్ ఎక్విప్‌మెంట్(వోఎఫ్‌ఎస్ఈ), ఇండస్ట్రియల్ అండ్ ఎనర్జీ టెక్నాలజీ(ఐఈటీ), టెక్నాలజీ అండ్ డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ యూనిట్‌తో కొత్తగా 230 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు.

## ఇన్ఫీలో 20 వేల ఉద్యోగాలు 2026-27లో ఫ్రెషర్లను నియమించుకోనున్న సంస్థ

**నాలుగో త్రైమాసికంలో రూ.8,501 కోట్ల లాభం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో సంస్థ రూ.8,501 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.7,033 కోట్ల లాభంతో పోలిస్తే 20.8 శాతం వృద్ధిని కనబరిచినట్టు సంస్థ వెల్లడించింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 13.4 శాతం ఎగబాకి రూ.46,402 కోట్లకు చేరుకున్నట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది.కిందటేడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.40,925 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20 వేల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకోబోతున్నట్టు ప్రకటించింది. ఈ నియామకాలను క్యాంపస్, ఇతర యూనివర్సిటీల నుంచి చేపట్టనున్నట్టు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి జయేశ్ సంఘరాజ్కా తెలిపారు. మరోవైపు, గతేడాది నాలుగో త్రైమాసికంలో 8,400 మంది సిబ్బంది సంస్థ నుంచి వైదొలుగుడంతో మొత్తం సంఖ్య 3,28,594కి పడిపోయారు. గత త్రైమాసికంలో ఉద్యోగుల వలసలు 12.6 శాతానికి పెరిగాయి. అంతక్రితం ఏడాది ఇది 12.3 శాతంగా ఉన్నది.ఈ ఏడాది వృద్ధి 3.5 శాతం లోపేప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయంలో వృద్ధి 1.5 శాతం నుంచి 3.5 శాతం లోపు ఉంటుందని గైడెన్స్‌లో వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఆర్థిక సేవలు, యుటిలిటీ, ఏఐ ఆధారిత సేవలకు డిమాండ్ ఉంటుందని కంపెనీ భావిస్తున్నది.గడిచిన ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాల్లో రాణించాం. 14.9 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్లనే 3.1 శాతం వృద్ధి సాధ్యమైంది. నూతన టెక్నాలజీ ఏఐ పటిష్ఠతను, అలాగే భారీ పరివర్తనాత్మక అవకాశాలు మార్కెట్ వృద్ధికి దోహదం చేశాయి. ఆరు విభాగాలకు ఏఐ సర్వీసులను విస్తరించడం కలిసొచ్చింది.

## రికార్డు స్థాయిలో మారుతి కార్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ మరో రికార్డును సృష్టించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ 23.4 లక్షల యూనిట్ల వాహనాలను ఉత్పత్తి చేసింది. ఒకే ఏడాది ఇంతటి స్థాయిలో వాహనాలను ఉత్పత్తి చేయడం ఇదే తొలిసారని కంపెనీ పేర్కొంది. కేవలం ప్యాసింజర్ వాహనాలను భారత్‌కు తయారు చేసి ఈ రికార్డు నెలకొల్పినట్టు దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా వెల్లడించింది.ఈ సందర్భంగా కంపెనీ ఎండీ, సీఈవోహిసాచి తకేచి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో కార్లను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ ఒకే దేశంలో ఒకే ఏడాది ఇంతటి స్థాయిలో ఉత్పత్తి జరుపడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0ని ప్రకటించడంతోపాటు మార్కెట్లు మరింత బలోపేతం కావడం, చిన్న స్థాయి కార్లకు పెరుగుతున్న డిమాండ్‌తో కార్ల అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఏటా ఉత్పత్తి సామర్థ్యాన్ని 40 లక్షలకు పెంచుకునేయోచనలో ఉన్నట్టు ఆయన తెలిపారు. గతేడాది డిజైర్, ఫ్రాంక్స్, స్విఫ్ట్, ఎర్టిగా, బాలెనో మాడళ్లు అత్యధికంగా అమ్ముడయ్యాయి. ప్రస్తుతం సంస్థకు దేశవ్యాప్తంగా నాలుగు ఉత్పత్తి కేంద్రాలు ఉండగా, ఐదో ప్లాంట్ త్వరలో అందుబాటులోకి రాబోతున్నది.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

# ఎడిటోరియల్

## దేశ విదేశాల్లో రాణించిన టంగుటూరి

భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్యకారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొందడానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె.టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 – ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు.ఆమె నవంబర్13,1925లో రాజమండ్రిలో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏటనుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయంలోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడంచేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూండడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనేవారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్తపోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్టదీపుడు, మరదలి పెళ్లి, భక్త రామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'నేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికాదేవిగా నాటకాల్లో నటించేది.లలిత గీతాలు యాభై, దేశభక్తిగీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి.నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలితగీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వలేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీకరించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది. పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకురాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో , వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువుగారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకురావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరంబాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వుందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వుందోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూనివర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది. సూర్యకుమారి శ్రీ ఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది.ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళు లర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలలపాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూర గొ నే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యాసంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

# వెయిట్‌లాస్‌కు మ్యాజిక్ ఫార్ములా?



అతిగా వ్యాయామం చేయకుండానే బరువును అదుపులో ఉంచుకునే అద్భుత ఫార్ములా '30-30-30'. ఉదయం నిద్రలేచిన అరగంటలో ప్రోటీన్ తీసుకోవడం, ఆపై 30 నిమిషాల వ్యాయామంతో జీవక్రియను వేగవంతం చేసే ఈ సింపుల్ టెక్నిక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. నేటి ఆధునిక జీవనశైలిలో అధిక బరువు అనేది చాలా మందిని వేధిస్తున్న ప్రధాన సమస్య. బరువు తగ్గాలనే ఆత్రుతతో చాలా మంది క్రాష్ డైట్లు పాటించడం, అతిగా వ్యాయామాలు చేయడం లేదా సర్జరీల వైపు మొగ్గు చూపడం వంటివి చేస్తుంటారు. అయితే ఇటువంటి పద్ధతులు శరీరానికి మేలు చేయడం కంటే అనారోగ్య సమస్యలనే ఎక్కువగా తెచ్చిపెడతాయి. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని గుర్తించాలి. దీని కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఆరోగ్యకరమైన పద్ధతిలో పనిచేసే '30-30-30' రూల్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పద్ధతి ప్రధానంగా మూడు అంశాల చుట్టూ తిరుగుతుంది. ఇది సరళంగా ఉన్నప్పటికీ జీవక్రియపై అద్భుతమైన ప్రభావం చూపుతుంది. ఈ నియమం ప్రకారం.. ఉదయం నిద్రలేచిన 30 నిమిషాల లోపు 30 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలి. ఆ తర్వాత 30 నిమిషాల పాటు తక్కువ తీవ్రత కలిగిన వ్యాయామాలు చేయాలి. చివరగా మనం తీసుకునే ఆహారంలో 30 శాతం క్యాలరీలు తగ్గించాలి. ఈ పద్ధతి కేవలం కొవ్వును కరిగించడమే కాకుండా రోజంతా ఆకలిని నియంత్రించడంలో అద్భుతంగా సాయపడుతుంది. శరీరాన్ని హింసించకుండానే క్రమపద్ధతిలో బరువు తగ్గడానికి ఇది ఒక గొప్ప మార్గం. ఉదయం నిద్రలేచిన వెంటనే 30 గ్రాముల ప్రోటీన్ తీసుకోవడం వల్ల శరీర జీవక్రియ వేగవంతం అవుతుంది. పాలు, కోడిగుడ్లు, పప్పుధాన్యాలు, మొలకలు లేదా మాంసాహారం వంటి వాటిని అల్పాహారంలో భాగం చేసుకోవాలి. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే కడుపు నిండుగా అనిపించి ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనివల్ల మధ్యలో అనవసరమైన స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. అల్పాహారం తీసుకున్న తర్వాత 30 నిమిషాల పాటు నడక, జాగింగ్ లేదా ఈత వంటి తక్కువ తీవ్రత కలిగిన వ్యాయామాలు చేయాలి. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు కరగడం మొదలవుతుంది. కండరాలు బలంగా తయారై శరీరం దృఢంగా మారుతుంది.

బరువు తగ్గడంలో క్యాలరీల పాత్ర చాలా కీలకం. మనం ఖర్చు చేసే శక్తి కంటే ఎక్కువ క్యాలరీలు తీసుకోవడం వల్ల అవి శరీరంలో కొవ్వుగా మారిపోతాయి. అందుకే రోజువారీ క్యాలరీల ఆహారంలో 30 శాతం తగ్గించి తీసుకోవాలి. దీనివల్ల శరీరం తన అవసరాల కోసం పేరుకుపోయిన పాత కొవ్వును ఇంధనంగా వాడుకుంటుంది. ఈ రూల్ పాటించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది డయాబెటిస్ ముప్పును కూడా తగ్గిస్తుంది. ఎటువంటి ఒత్తిడి లేకుండా స్థిరంగా బరువు తగ్గాలనుకునే వారికి ఈ విధానం ఒక సంజీవనిలా పనిచేస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం కలిస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయి. ఈ 30-30-30 రూల్ మనల్ని క్రమశిక్షణతో ఉంచడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వేస్తుంది. కఠినమైన డైట్లు లేకపోయినా ఫలితం నెమ్మదిగా మొదలై దీర్ఘకాలంలో స్థిరంగా ఉంటుంది. బరువు తగ్గడమే లక్ష్యంగా పెట్టుకున్న వారు ఈ చిన్న మార్పును తమ దినచర్యలో భాగం చేసుకోవడం వల్ల అద్భుతమైన మార్పును చూడవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తించి సరైన పద్ధతిలో అడుగులు వేయండి. మన శరీరాన్ని మనం గౌరవిస్తూ సంరక్షించుకోవడం కంటే మించిన సంతోషం మరొకటి ఉండదు.

# రాత్రి భోజనంలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుంది?



నేటి కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. తరచుగా మనం చేసే కొన్ని పొరపాట్లు కారణంగా లేనిపోని చిక్కుల్లో పడుతుంటాం. అవి కొన్ని ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యగా రాత్రివేళల్లో భోజనంలో అన్నం, చపాతీలలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో చాలా మందికి సరైన అవగాహన ఉండదు. నేటి కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. తరచుగా మనం చేసే కొన్ని పొరపాట్లు కారణంగా లేనిపోని చిక్కుల్లో పడుతుంటాం. అవి కొన్ని ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యగా రాత్రివేళల్లో భోజనంలో అన్నం, చపాతీలలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో చాలా మందికి సరైన అవగాహన ఉండదు. చాలా కుటుంబాల్లో చపాతీ, అన్నం లేకుండా భోజనం సంపూర్ణం కాదు. చపాతీ, అన్నం తినేంత వరకు అది భోజనంలా అనిపించదు. కొందరు చపాతీని ఆరోగ్యకరమైనదిగా భావిస్తే, మరికొందరు అన్నం తేలికైనదని, సులభంగా జీర్ణమవుతుందని అనుకుంటారు. ఈ రెండు ఆహారాలలో ఏది సులభంగా జీర్ణమవుతుంది? దేనికి ఎక్కువ సమయం పడుతుంది అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం అన్నం జీర్ణం కావడానికి తక్కువ సమయం పడుతుంది. కానీ చపాతీ తినడం కూడా మంచిదే. నిపుణుల అభిప్రాయం ప్రకారం అన్నం జీర్ణం కావడానికి సాధారణంగా

1 నుండి 2 గంటల సమయం పడుతుంది. అన్నంలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. అన్నం శరీరంలోకి ప్రవేశించినప్పుడు త్వరగా గ్లూకోజ్‌గా మారుతుంది. అందుకే అనారోగ్యంతో లేదా బలహీనంగా ఉన్నవారికి తరచుగా అన్నం తినమని సలహా ఇస్తారు. ఇది కడుపును తేలికగా ఉంచి, తక్షణ శక్తిని అందిస్తుంది. తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. జీర్ణక్రియకు తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్ మంచిది. మరింత ప్రయోజనకరమైనది. కాబట్టి రాత్రి పూట చపాతీ బదులు బ్రౌన్ రైస్ తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. చపాతీ పగటి వేళల్లో తీసుకుంటే మంచిది.

# పదే పదే బీపీ పెరుగుతోందా.. ఇలా జరిగితే ప్రాణం ప్రమాదంలో ఉన్నట్లే!




ఈ మధ్య కాలంలో చాలా మంద అధిక రక్తపోటు భారిన పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఈ సమస్య తలెత్తుతుంది. అయితే అసలు బీపీ ఎంత ఉంటే నార్మల్, ఎంత దాటింది అంటే మీ ప్రాణం రిస్క్‌లో ఉన్నట్లో ఇప్పుడు తెలుసుకోండి. అధిక రక్తపోటు కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఒత్తిడి, డిప్రెషన్, అతిగా ఆలోచించడం వలన కొంత మందిలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అయితే ఒక వ్యక్తికి 120/80ఎఎఊణ ఉంటే అది సాధారణం. కానీ దీనికి మించి ఉంటే అది అధిక రక్తపోటు సమస్యగా గుర్తించి, తప్పకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే కొన్ని సార్లు ఇది అకస్మాత్తుగా 200 దాటే ఛాన్స్ ఉంటుంది. అయితే ఇలా దాటింది అంటే అది తీవ్రమైన అనారోగ్య సమస్యగా గుర్తించాలి. ముఖ్యంగా ఇది మీ శరీరంలో అనేక అవయవాలపై ప్రభావం చూపుతుంది. కొన్ని సార్లు అత్యవసర పరిస్థితిగా కూడా పరిగణించవచ్చు, ఇలానే కొనసాగితే ఇది మరణానికి కూడా దారితీస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అధిక రక్తపోటు అనేది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని అవయవాలపై ప్రభావం చూపుతుంది. కొన్ని సార్లు పక్షవాతానికి కూడా దారితీస్తుందంట. అంతే కాకుండా ఇలా పదే పదే బీపీ పెరిగి, మెదడులోని రక్తనాళాలు చిట్లిపోయి, పక్షవాతం వస్తుంది. అయితే మీకు బీపీ సమస్య ఉన్నప్పుడు కొన్ని సార్లు వాంతులు, కళ్లు తిరగడం, కళ్లు మసకబారడం, మైకం కమ్మడం వంటి సమస్య ఎదురు అయితే చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే ఇది అధిక రక్తపోటుకు దారి తీసే ఛాన్స్ ఉన్నదంట. అంతే కాకుండా ఇది గుండెపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని సార్లు ఈ బీపీ సమస్య అధికం అయినప్పుడు ,అధిక రక్తపోటు వలన గుండెకు రక్త సరఫరా సరిగ్గా జరగక గుండెపోటు కూడా వచ్చే ఛాన్స్ ఉంటుంది. వయసుతో సంబంధం లేకుండా హైబీపీ వలన ఇలాంటి సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. అందుకే అధిక రక్తపోటు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

# తులసి, తేనె కలిపిన నీటిని తాగితే.. ఈ ఐదు లాభాలు మీ సొంతం



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో, మారుతున్న ఆహారపు అలవాట్ల మధ్య ఆరోగ్యంగా ఉండటం ఒక పెద్ద సవాలుగా మారింది. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఖరీదైన మందులు, సప్లిమెంట్ల కంటే మన పెరట్లో ఉండే తులసి, వంటింట్లోని తేనె అద్భుతంగా పనిచేస్తాయి. ఆయుర్వేదం ప్రకారం, తులసి తేనె కలయిక ఒక శక్తివంతమైన ఔషధం. ప్రతిరోజూ ఉదయం పరగడుపున ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల శరీరానికి సహజమైన డిటాక్స్ లభించడమే కాకుండా, అనేక వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది. ఆధునిక పరిశోధనలు కూడా ఈ అద్భుత పానీయం ప్రయోజనాలను అంగీకరిస్తున్నాయి. తులసిలో యాంటీ బాక్టీరియల్ యాంటీ వైరల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. మరోవైపు, తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా దొరుకుతాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ముఖ్యంగా వాతావరణం మారినప్పుడు వచ్చే జలుబు, ఫ్లూ ఇతర ఇన్ఫెక్షన్ల నుండి ఈ పానీయం ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. శరీరంలోని తెల్ల రక్త కణాల సామర్థ్యాన్ని పెంచి, వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని అందిస్తుంది. బరువు తగ్గడానికి నిర్విషీకరణకు సహకారం శరీరంలో పేరుకుపోయిన విషపదార్థాలు అనేక అనారోగ్యాలకు కారణమవుతాయి. తులసి, తేనె నీరు సహజమైన డిటాక్స్ పానీయంగా పనిచేసి రక్తంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. ఇది శరీర మెటబాలిజం లేదా జీవక్రియను వేగవంతం చేస్తుంది, తద్వారా నిల్వ ఉన్న కొవ్వు కరగడానికి సహాయపడుతుంది. మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే, మీ రోజును ఈ పానీయంతో ప్రారంభించడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడి, ఆశించిన ఫలితాలు త్వరగా లభిస్తాయి. ఒత్తిడి తగ్గింపు.. తులసిని ఒక అద్భుతమైన 'అడాప్టోజెన్'గా పరిగణిస్తారు, ఇది మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడంలో శరీరానికి సహాయపడుతుంది. తేనెతో కలిపి దీనిని తీసుకున్నప్పుడు, ఇది శరీరంలోని కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయిలను తగ్గించి నరాలను ప్రశాంతపరుస్తుంది. దీనివల్ల రోజంతా ఉత్సాహంగా, ఏకాగ్రతతో ఉండవచ్చు. అలాగే, తులసి రక్తాన్ని శుద్ధి చేయడం వల్ల మొటిమలు తగ్గి, చర్మం లోపలి నుండి కాంతివంతంగా మారుతుంది. తేనె చర్మానికి అవసరమైన తేమను అందించి, ముఖానికి సహజమైన మెరుపును ఇస్తుంది.

# ఆర్సీబీ అలవోకగా..

**గుజరాత్‌పై 206 పరుగుల ఛేదన**
**మెరిసిన కోహ్లి, పడిక్కల్**
**సుదర్శన్ శతకం వృథా**

ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సొంతగడ్డపై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. గుజరాత్ నిర్దేశించిన 206 పరుగుల భారీ లక్ష్యాన్ని విరాట్ కోహ్లి (81), దేవదత్ పడిక్కల్ (55) అద్భుత ఇన్నింగ్స్‌లతో మరో 7 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది.



భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీకి ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పడిక్కల్‌తో కలిసి కోహ్లి ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు కేవలం 59 బంతుల్లోనే 115 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. ముఖ్యంగా పడిక్కల్ కేవలం 27 బంతుల్లో 2 ఫోర్లు, 6 భారీ సిక్సర్లతో విరుచుకుపడగా, కోహ్లి 44 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, వీరిద్దరూ స్వల్ప వ్యవధిలో ఔటవ్వడంతో మ్యాచ్ కాస్త ఉత్కంఠగా మారింది. ఈ దశలో కృనాల్ పాండ్యా (23లి), టిమ్ డేవిడ్ (10లి) సంయమనంతో ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్, ఓపెనర్ సాయి సుదర్శన్ (58 బంతుల్లో 100) అద్భుత సెంచరీతో 20 ఓవర్లలో 3 వికెట్లకు 205 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (32) కూడా రాణించాడు. అయినప్పటికీ, కోహ్లి, పడిక్కల్ మెరుపుల ముందు సుదర్శన్ శతకం వృథా అయింది.

# రాజస్థాన్‌తో మ్యాచ్‌లో కమిన్స్



జైపూర్: ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు శుభవార్త. ఫిట్‌నెస్ నిరూపించుకుని, క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి ఆమోదం పొందిన ప్యాట్ కమిన్స్.. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో పోరులో బరిలో దిగనున్నట్లు ధ్రువీకరించాడు. "చాలా రోజులుగా ఎదురుచూస్తున్నా. మైదానంలోకి దిగేందుకు ఉత్సుకతతో ఉన్నా" అని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్టు పెట్టాడు. తాను జట్టు పగ్గాలు కూడా అందుకోనున్నట్లు కమిన్స్ స్పష్టం చేశాడు. తాత్కాలిక కెప్టెన్ ఇషాన్ కిషన్ నేతృత్వంలో హైదరాబాద్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదుంది. ఇప్పుడు కమిన్స్ చేరికతో జట్టు మరింత పటిష్ఠం కాబోతుందనడంలో సందేహం లేదు. గాయంతో గత ఏడాది యాషెస్ సిరీస్ తర్వాత క్రికెట్‌కు దూరమైన అతడు.. ఈ సీజన్ ఆరంభం నుంచి సన్‌రైజర్స్ జట్టుతోనే ఉన్నాడు. హైదరాబాద్‌తో గత మ్యాచ్‌లో కంగుతిన్న రాజస్థాన్.. ఈసారి సొంతగడ్డపై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది.

## సింధు కణతపై 'టెంపుల్'



ఉబర్ కప్‌లో సింధు తన ఆటతీరుతోనే కాకుండా.. కుడి కణతపై ధరించిన ఓ కొత్త పరికరంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. శుక్రవారం డెన్మార్క్‌తో జరిగిన పోరులో తొలి సింగిల్స్ మ్యాచ్‌లో సింధు నీలి-బూడిద రంగులోని స్టిక్కర్‌తో ఉన్న 'టెంపుల్' అనే సరికొత్త వేరబుల్ టెక్నాలజీని ప్రయోగాత్మకంగా ధరించి కోర్టులోకి అడుగుపెట్టింది. గత కొన్ని వారాలుగా శిక్షణలో ఈ పరికరాన్ని వాడుతున్నప్పటికీ ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో సింధు దీనిని ధరించడం ఇదే మొదటిసారి. మెదడు పనితీరు, రక్త ప్రసరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే ఈ పరికరం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో చర్చనీయాంశమవుతోంది. ఈ పరికరం మెదడులో రక్త ప్రవాహం, ఆక్సిజన్ స్థాయిలను రియల్ టైమ్‌లో కొలుస్తుంది. ఇది నియర్ ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ (ఎన్ఐఆర్ఎస్) టెక్నాలజీని ఉపయోగించి మెదడులో ఆక్సిజన్ స్థాయిని అంచనా వేస్తుంది. ఈ డేటా ద్వారా మానసిక అలసట, ఒత్తిడి, ఏకాగ్రత, మెదడు పనితీరు గురించి పూర్తి సమాచారం తెలుస్తుంది. ఒకరకంగా ఇది 'బ్రెయిన్ ఫిట్‌నెస్ ట్రాకర్' లాంటిదే. చేతికి పెట్టుకునే స్మార్ట్ వాచ్ హార్ట్ రేట్, స్టెప్స్‌ను కొలిచినట్లు.. ఇది మెదడు పనితీరును పర్యవేక్షిస్తుంది. మ్యాచ్ లేదా ట్రైనింగ్ సమయంలో ఏకాగ్రత స్థాయి ఎలా ఉందో.. అలసట ఏమేరకు ఉందో తెలుసుకోవచ్చు. రికవరీ ఎలా జరుగుతుందో తెలుస్తుంది. మొత్తంమీద మెదడు పనితీరును మెరుగుపరచడానికి సహాయపడే డేటా కోసం ఈ 'టెంపుల్'ను ఉపయోగిస్తారు.

# బ్లూ జీన్స్‌లో ఈషా గ్లామర్ టచ్.. నెట్టింట ట్రెండ్





తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వరంగల్ చిన్నది ఈషా రెబ్బా, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలతో నెటిజన్ల మనసు దోచుకుంటోంది. బ్లూ అండ్ బ్లూ జీన్స్ లుక్‌లో ఆమె కనిపిస్తున్న తీరు ఎంతో స్టైలిష్‌గా, అదే సమయంలో చాలా సింపుల్‌గా ఉంది. కస్సుమనే చూపులతో, డిఫరెంట్ స్టిల్స్‌లో ఈషా పంచుకున్న ఈ ఫోటోలు ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతూ ట్రెండింగ్‌లో నిలిచాయి. సంప్రదాయ దుస్తుల్లోనే కాకుండా, ఇలాంటి వెస్ట్రన్ వేర్‌లో కూడా ఆమె గ్లామర్ అదిరిపోయిందని ఫ్యాన్స్ కామెంట్లతో ముంచెత్తుతున్నారు.

**డెనిమ్ లుక్‌లో ఈషా మెరుపులు:**

తాజా ఫోటో షూట్‌లో ఈషా రెబ్బా పూర్తి డెనిమ్ లుక్‌లో దర్శనమిచ్చింది. బ్లూ కలర్ జీన్స్ షర్ట్, దానికి తగ్గట్టుగా జీన్స్ ప్యాంటు ధరించి ఒక నేచురల్ లుక్‌ను సొంతం చేసుకుంది. ఫోటోలో ఆమె కింద కూర్చుని, ఒక చేత్తో ఎల్లో కలర్ 'మినియన్' మగ్‌ను పట్టుకుని, మరో చేతిని తలకు ఆనించి సీరియస్ లుక్ ఇస్తున్న తీరు చాలా ఆకర్షణీయంగా ఉంది. ఇక ఎలాంటి ఆడంబరాలు లేకుండా చాలా సింపుల్‌గా కనిపిస్తూనే, తన కళ్ళతో నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. ఈ 'డబుల్ డెనిమ్' ట్రెండ్ ఈషాకు పర్ఫెక్ట్‌గా సెట్ అయిందని చెప్పవచ్చు.

**తెలుగమ్మాయి ప్రయాణం.. సినిమాల సందడి:**

ఇక లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో కెరీర్ మొదలుపెట్టిన ఈషా, అంతకు ముందు ఆ తర్వాత చిత్రంతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగమ్మాయి కావడంతో మొదట్లో కొన్ని ఇబ్బందులు ఎదురైనా, తన నటనతో ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చింది. అమీ తుమీ, బందిపోటు వంటి సినిమాల్లో తన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకుంది. ఇక నాని నిర్మించిన అ సినిమాతో పాటు, ఎన్టీఆర్-త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన 'అరవింద సమేత'లో ఒక కీలక పాత్రలో నటించి స్టార్ హీరోల సినిమాల్లోనూ తన సత్తా చాటింది. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ ఎంట్రీకి కూడా సిద్ధమవుతోంది.

**సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్:**

ఈషా రెబ్బా సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. షూటింగ్ విశేషాలతో పాటు తన వ్యక్తిగత ఫోటోలను కూడా ఎప్పటికప్పుడు ఫ్యాన్స్‌తో పంచుకుంటుంది. హీరోయిన్‌గానే కాకుండా, సెకండ్ హీరోయిన్‌గా కూడా వైవిధ్యమైన పాత్రలు చేస్తూ విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ఇక రీసెంట్ గా 'మామా మశ్చీంద్ర', 'ఓం శాంతి శాంతి శాంతిః' వంటి మూవీ లతో అలరించిన ఈ భామ, కేవలం తెలుగుకే పరిమితం కాకుండా తమిళ్, మలయాళ భాషల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. అందుకే ఆమెకు దక్షిణాది అంతటా ఫాలోయింగ్ పెరుగుతోంది.

**స్టార్ ఇమేజ్ దిశగా అడుగులు:**

ప్రస్తుతం ఈషా రెబ్బా పంచుకున్న ఈ బ్లూ జీన్స్ పిక్స్ ఆమె గ్లామర్ రేంజ్‌ను మరోసారి చాటిచెప్పాయి. ఫొటోలో ఆమె కూర్చున్న భంగిమ, ఆ ఎల్లో మగ్ కాంబినేషన్ నెటిజన్లను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. చిన్న సినిమాల నుంచి మొదలై ఈరోజు పాన్ ఇండియా స్థాయికి ఎదిగేందుకు ఈషా చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. గ్లామర్ ప్లస్ టాలెంట్ ఉన్న ఈ వరంగల్ బ్యూటీ, త్వరలోనే బాలీవుడ్ లోనూ జెండా పాతాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈషా ఇలాంటి మరిన్ని విభిన్నమైన ఫోటోషూట్‌లతో అభిమానులను అలరించాలని ఆశిద్దాం.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com